# నిషేధిత ఆల్ప్రాజోలం డ్రగ్ అక్రమ రవాణాను ఛేధించిన సంగారెడ్డి జిల్లా సిసియస్, గుమ్మడిదల పోలీసులు

సుమారు రూ 3.5 లక్షల విలువ గల 350 గ్రాముల ఆల్ప్రాజోలం, ఒక బైక్, 4-సెల్ ఫోన్ లు సీజ్

పోలీసుల అదుపులో నిందితుడు

వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్




తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | బుధవారం 01 జనవరి 2025 | పేజీలు-18

# పసి బాలుడి మిస్సింగ్ కేస్ సుఖాంతం



24 గంటలు గడవకముందే తల్లి చెంతకు చేర్చిన కరన్ కోట్ పోలీసులు

పసి బాలుడిని రూ 60 వేలకు విక్రయించిన నేరస్తుడు

ఐదు ప్రత్యేక బృందాలతో బాలుడి ఆచూకీని ట్రేస్ చేసిన కరన్ కోట్ పోలీసులు

ఐదుగురు పోలీసులకు రివార్డులు అందజేసిన సీఐ

బాలుడి కిడ్నాప్ కేసులో నలుగురు అరెస్ట్ మరో ఇద్దరు పరార్

వివరాలు వెల్లడించిన రూరల్ సీఐ నగేష్ ఎస్సై విఠల్ రెడ్డి






**తాండూరు డిసెంబర్ 31 ప్రజా జ్యోతి:-**

కిడ్నాప్ గురైన పసి బాలుడిని కరన్ కోట్ పోలీసులు ఛేదించారు. మంగళవారం రోజు తాండూర్ మండలం గౌతాపూర్ లోని రూరల్ సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రూరల్ సిఐ నగేష్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రానికి చెందిన హుస్సేన్ భాష, భార్య పిల్లలతో వివిధ ప్రాంతాలలో జీవనోపాధి పొందుతూ తాండూర్ మండలం గౌతాపూర్ గ్రామంలోని మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద తల దాచుకున్నారని చెప్పారు . ఈనెల 29న రాత్రి 9 గంటల ప్రాంతంలో కుటుంబ సభ్యులతో పాటు సంవత్సరం పసి బాలుడిని పక్కలో పడుకోబెట్టుకుని నిద్రించారని సీఐ వివరించారు. - మిగతా2లో

# గడువు తేదీలోపు ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయాలి

## నిన్నటి వరకు జిల్లాలో 72 % సర్వే పూర్తి

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

కొల్చారం (ప్రజాజ్యోతి ) ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా వివరాలను జిల్లా పాలన అధికారి రాహుల్ రాజ్.స్వయంగా నమోదు చే శారు. కుల్చారం మండల పరిధిలో చిన్న ఘన్పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా వివరాలను నమోదు చేస్తున్న తీరును మంగళవారం జిల్లా పాలనాధికారి రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. - మిగతా2లో



# లక్ష డప్పులు-వేల గొంతులు విజయవంతం చేద్దాం

బీసీ కవులు, కళాకారులు.

30 ఏళ్ల నా పోరాటం సాధించి తీరుతా : మందకృష్ణ మాదిగ

మాలా మాదిగలు వాటాలు పంచుకోవడం ప్రజాస్వామికమే

దరువు అంజన్న




**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 31(ప్రజా జ్యోతి)**

ఎస్ సి ఏబీసీడీ ల వర్గీకరణ ముమ్మాటికి ప్రజాస్వామ్యమైనదని, గత 30 సంవత్సరాలుగా మాదిగల ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమం ఎడతెరిపి లేకుండా సాగిందని, నేడు చివరి దశలో ఉండగా అడ్డుకాలేయడం సమంజసం కాదని, మాదిగలు,మాదిగ ఉప కులాలు, వాస్తవానికి వెనుకబడి ఉన్నాయని అందుకే వారికి న్యాయం జరగాలని రేపు జరగబోయే లక్ష డబ్బులు వేదమంతులు కార్యక్రమాన్ని విజయవంతం - మిగతా2లో

# విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడుగా అందోజు శ్రీనివాసచారి

అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 31( ప్రజాజ్యోతి)



ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు గా అందోజు శ్రీనివాసా చారి నియమితుల య్యారు. గత ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కమిటీ పదవీకాలం ముగిసి పోవడంతో గత కమిటీలో ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించిన అనుభవం, నియోజకవర్గంలోని అన్ని డివిజన్ సంఘాల కమిటీ సభ్యులతో ఉన్న సత్సంబంధాలను దృష్టిలో ఉంచుకొని రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కమిటీ ఆయనను ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాస చారి కమిటీ సమక్షంలో తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ చారి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన అందోజు శ్రీనివాసచారి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానని, తనకు పదవులు శాశ్వతం కాదని విశ్వబ్రాహ్మణుల సమస్యలే ప్రధాన ఎజెండగా ముందుకెళ్తానన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. విశ్వబ్రాహ్మణ సోదరులందరికీ నూతన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాటసింగారం ఫ్రూట్ మార్కెట్ లో ఏఐటీయూసీ నూతన కమిటీ



అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 31( ప్రజా జ్యోతి)

అబ్దుల్లాపూర్మెట్ మండలం పరిధిలోని బాట సింగారం ఫ్రూట్ మార్కెట్లో నూతనం గా ఏఐటియుసి యూనియన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు కేతరాజు నరసింహా అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర్ హరి సింగ్ నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. కూలి హమాలి భవన నిర్మాణ పనులు చేసే ప్రతి ఒక్క కార్మికునికి తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించడంతో పాటు వారి వారి పిల్లలకు ఉచిత విద్యను అందించాలని, కుటుంబ సభ్యులందరికీ నాణ్యమైన ఉచిత వైద్య సదుపాయాలు కల్పించాలని, లేబర్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని, శ్రమకు తగ్గ ఫలితం దక్కేలా ప్రభుత్వం కృషి చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా హాజీ బాయి, అధ్యక్షులుగా మక్బుద్ బాయ్, ఉపాధ్యక్షులుగా షరీఫ్ బాయ్, రాములన్న, మున్నాభాయ్, అలీమ్ భాయ్, ప్రధాన కార్యదర్శిగా చిన్న గౌడ్, కోశాధికారిగా పోచయ్య, శంకర్ నాయక్, సహాయ కార్యదర్శిగా గంగారం, దేవేందర్, లైక్ బాయ్, కార్యవర్గ సభ్యులుగా తిప్పన్నా, ఉప్పర్, ఎండి అబ్దుల్లా, ఎండి అతి, ఎండి అప్సర్, జి కృష్ణ, ఏం సాయిలు, ఉత్తప్ప, ఎండి మున్నా, ఎండి సోయల్, శ్రీకాంత్, కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# శిక్షణ ఎస్ఐలకు ఘనంగా సన్మానించిన ఎస్ఐ పి శంకర్






బషీరాబాద్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి

ముగ్గురు శిక్షణ ఎస్ఐలు బషీరాబాద్ పీఎస్ నుంచి ఒక నెల శిక్షణ విజయ వంతంగా ముగించుకుని బషీరాబాద్ పీఎస్ నుంచి తదుపరి బేటాలియన్ శిక్షణ నిమిత్తం వెళ్తున్న ట్రైనీ ఎస్ఐలకు ఎస్ఐ పి శంకర్ ఘనంగా శాలువా పూల మాలతో సన్మానించడం జరిగింది ఈ సందర్భం లో ఎస్ఐ పి శంకర్ మాట్లాడుతూ బషీరాబాద్ పీఎస్ స్టేషన్లో ఒక నెల ట్రైనింగ్ ఎస్సైలు ముగ్గురు విధుల పరకంగా సక్రమంగా నిర్వహించడం జరిగింది, శిక్షణ నిమిత్తం వెళ్తున్న ఎస్ఐలు అక్కడ కూడా మంచిగా విధులు నిర్వహించి ఇంకా ఉన్నత పదవులకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నారాయణ ,లోక్యా నాయక్, నర్సింలు, రాఘవులు, స్వప్న పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజల కలలు నెరవేరాలి

-జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్, డిసెంబర్ 31 ప్రజా జ్యోతి

2025 కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజల కలలు నెరవేరాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఆకాంక్షించారు. కొత్త సంవత్సరం ప్రారంభానికి శుభాకాంక్షలు తెలుపుతూ మంగళవారం తన చాంబర్లో కలెక్టర్ మాట్లాడుతూ 2025 కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజలు అన్ని రంగాల్లో రాణించి సుఖ సంతోషాలతో విలసిల్లాలని, కొత్త ఆలోచనలు, సరికొత్త నిర్ణయాలు, ఆశలు, ఆశయాలతో ముందుకు వెళ్లాలని, ప్రకృతిలో ఉన్న అందాన్ని, సున్నితమైన భావాలను, అందమైన మనసును హత్తుకునేలా నూతన సంవత్సరంలో మాత్రమే కాకుండా ప్రతినిత్యం జీవితాంతం ఆస్వాదిస్తూ, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరిన్ని ఉన్నత ఆశయాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలను సంయమనంతో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘంలో గద్వాల వాసులకు చోటు





గద్వాల డిసెంబర్ 31(ప్రజా జ్యోతి ప్రతినిధి):

తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘంలో గద్వాల వాసులకు చోటు లభించినట్లు గద్వాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పులిపాటి వెంకటేష్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లోని పద్మశాలి భవన్ లో జరిగిన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ప్రత్యేక సమావేశంలో గద్వాల జిల్లా నుండి పులిపాటి వెంకటేష్ కు రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నియామక పత్రం ను రాష్ట్ర అధ్యక్షుడు కామర్తపు మురళి అందజేశారు. అలాగే కాడిగె రాము,ఏర్వ రఘుకు ఆర్గనైజింగ్ సెక్రటరీ,దామ భీమరాయుడు, దామ వీరన్న, తిరుమల చంద్రశేఖర్, మహంకాళి శ్రీనివాస్, పల్లె శ్రీనివాసులు లకు జాయింట్ సెక్రటరీ లుగా,కార్యవర్గ సభ్యులుగా వేల్పుల నర్సింహులు, కొంకతి శ్రీనివాసులు, ఎర్రబాటి లక్ష్మన్న, నీలి రామకృష్ణ, ఎర్రబాటి నరేష్, పులిపాటి నాగప్ప,నీలి నాగరాజు,కస్తూరి సర్వేష్ లకు నియమింపజేసినట్లు జిల్లా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు పులిపాటి వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్చి 9వ,తేదీన జరిగే17వ,అఖిల భారత పద్మశాలి మహాసభ మరియు 8వ,తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలను విజయవంతం చేయాలని దానికి కావలసిన ఏర్పాట్లు,వసతులు అన్ని కార్యక్రమాలు సవ్యంగా జరిగేటట్లు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధ్యక్షుడు కామర్తపు మురళి తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు, పద్మశాలి కులభాందవులు పాల్గొని, మహా సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 33జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, వ్యాపారవేత్తలు, విద్యావంతులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రజల మధ్యలో కోర్టు ఉండాలి సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్

**గద్వాల (ప్రజాజ్యోతి) డిసెంబర్ 31:**

గద్వాల జిల్లా కేంద్రంలో గత 14 రోజుల నుండి జరుగుతున్న న్యాయవాదుల ధర్నాకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అనంతరం ఆయన మాట్లాడుతూ. .ప్రజలు కక్షిదారుల కోరిక మేరకు కోర్టు గద్వాల్ పట్టణం లోని నిర్మించాలని ప్రజల కు సౌకర్యవంతంగా ఉంటుంది అని అన్నారు.పుటన్ పల్లిలో కోర్టు నిర్మిస్తే కక్షిదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు అని అందువలన గద్వాల్ పట్టణంలోనే నూతన కోర్టు నిర్మించాలని రవాణా సౌకర్యానికి బస్టాండ్. మరియు ఎమర్జెన్సీకి ప్రభుత్వ హాస్పిటల్ దగ్గరలో ఉంటాయని పీజేపీ క్యాంప్ లో నూతన కోర్టు భవన సముదాయాన్ని నిర్మించడం వలన ప్రజల కు అనుకూలంగా ఉంటుందని ప్రజల అభిప్రాయం మేరకు నూతన కోర్టు భవన నిర్మాణం పీజేపి క్యాంప్ లోనే జరుగునట్లు జిల్లా కలెక్టర్ సహృదయంతో స్పందించి



నిర్ణయం తీసుకుంటారని మరియు ఇటు విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా న్యాయవాదుల యొక్క దీక్షను స్పందిస్తారని మాట్లాడడం జరిగింది.

# యువత మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా చర్యలు తీసుకోవాలి





**– జిల్లా అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ**

**గద్వాల డిసెంబర్ 31(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ ఆదేశించారు. మంగళవారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నియంత్రణ, వాటి దుష్ప్రభావాలపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, డ్రగ్స్ నిర్మూలనకై అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోనూ కమిటీలు ఏర్పాటు చేసి,మాదక ద్రవ్యాల వైపు విద్యార్థులు ఆకర్షితులు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా సంస్థల్లో విద్యార్థుల అలవాట్లను పరిశీలించాలని, మాదక ద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించాలని ఆదేశించారు. పాఠశాలలో పేరెంట్, టీచర్ మీటింగ్‌లో డ్రగ్స్ నిర్మూలన గురించి చర్చించాలని సూచించారు. మారుమూల గ్రామాలు,బార్డర్ గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గంజాయి మొక్కలు కనిపిస్తే పోలీసు, ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలన్నారు.గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ అధికారులు తనిఖీ చేయాలన్నారు.మాదక ద్రవ్యాలు, గంజాయి రవాణా కాకుండా చెక్‌పోస్టుల వద్ద పకడ్బందీ నిఘా ఏర్పాటు చేయాలన్నారు. నేటి యువతపై తల్లిదండ్రులు నిరంతర పర్యవేక్షణ ఉంచాలని, తప్పుడు దారులలో వెళ్లకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. యువత ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో పూర్తిగా అణచి వేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములని సూచించారు.ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, డిడబ్ల్యుఓ సునంద, ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి గణపతి రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పని చేసి నెలలు గడుస్తున్న వేతనాల కోసం ఎదురుచూపు

**– ఉపాధి హామీ కూలీల గోడు**

**– డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు**

**రాయపోల్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి**



గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే నెలలు గడుస్తున్న కూలీలు వేతనం కోసం ఎదురుచూపులని మంగళవారం నాడు గజ్వేల్ మండల్ జాలిగామా గ్రామంలో పనిచేస్తున్న కూలీల మాటల్లో దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు. ఈ సందర్భంగా కూలీల తరఫున వేణు మాట్లాడుతూ నెలలు గడుస్తున్న చేసిన పనికి డబ్బులు రాక ఉపాధి హామీ పనికి వెళ్లడానికి కూలీలు నిరాహారిస్తున్నారన్నారు, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు పెంచిన వేతనం 300 రూపాయలు పేరుకే తప్ప వచ్చిన దాఖలాలు లేవన్నారు.అప్పుడు ఇలా వచ్చాయో ఇప్పుడు కూడా 100 నుండి 150 రూపాయలు అది కూడా నెలలు గడుస్తున్నా క్రమంలో వస్తున్నాయి అన్నాడు, జాలిగామ గ్రామంలో గత మూడు సంవత్సరాల క్రితం చాకలి లచ్చయ్య,శాతం రాములు గజ్వేల్ నుండి వస్తుందగా జాలిగాం రింగ్ రోడ్ నుండి పెద్దరపల్లి వరకు రోడ్డు పక్కన చెట్లు చుట్టూ గడ్డి చెకడం నర్సరీలో ఇతర పనులు చేసి సంవత్సరాలు గడుస్తున్న వారికి ఇంకా బకాయి పైసలు ఉన్నాయని వారి మాటల్లో వేణు దృష్టికి వచ్చిందన్నారు, ఆరు నెలల క్రితం నల్ల చెరువులో దాదాపు 100 మంది పైబడి చేసిన పనికి 120-130 రూపాయలు తప్ప మిగతా పైసలు ఇంకా కొంతమంది కూలీలకు మొత్తానికే రాని పరిస్థితి ఉందన్నాడు,దాదాపు గజ్వేల్ మండలంలో అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి ఉందన్నాడు కేంద్ర ప్రభుత్వం పెంచిన 300 రూపాయలు కూలీలకు వచ్చే విధంగా పెండింగ్ ఉన్న డబ్బులు యథావిధిగా వెంటనే పరిష్కరించాలని చేయాలని ప్రభుత్వానికి మండల స్థాయి అధికారులకు హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో కూలీలు రాజా లింగం గౌడ్,యాదగిరి, నరసమ్మ, లక్ష్మి, యాదవ, బీరవ్వ, పెంటయ్య, లచ్చయ్య, బాలయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత




**అడ్డాకుల, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి)**

అడ్డాకుల మండలంలోని కందూరు అనుబంధ గ్రామమైన గౌరీ దేవి పల్లి గ్రామానికి చెందిన పిచ్చిగుంట్ల ఆంజనేయులు, కందూరు గ్రామానికి చెందిన బుర్ర గళ్ళ భీమన్నలు అనారోగ్యంతో మంగళ వారం మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి సీనియర్ నాయకులు, జిల్లా మాజీ అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శంకర్, బుడ్డన్న యాదవ్, నాగన్న యాదవ్, శేఖర్, రాములు, శాంతయ్య, రాజు, పిట్టల రాములు, శ్రీనివాసులు, నారాయణ, కొండన్న, బాలరాజు, బురాను, ఎల్లయ్య, కులపెద్దలు పాల్గొన్నారు.

# దుబ్బాక నియోజకవర్గ మేరు నూతన కమిటీ ఎన్నిక

**రాయపోల్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి**



దుబ్బాక నియోజకవర్గం మేరు నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సంతోష్, ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, గౌతమ్, కార్యదర్శిగా జ్ఞానేశ్వర్, కోశాధికారిగా శ్రీనివాస్, సలహాదారులుగా లింగం, వెంకటేష్, తిరుపతి, చిత్తారి, రమేష్, వినయ్, శ్రీనివాస్, సంతోష్, శరత్, తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ఉపాధి లేక ఆర్థికంగా వెనుకబడిపోయిన మేరు కులస్తులకు ప్రభుత్వం కుట్టు మిషన్లు ఏర్పాటు చేసి కులవృత్తిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రెసిడెన్షియల్, ప్రభుత్వ పాఠశాల పిల్లలకు యూనిఫార్మ్ కుట్టే టెండర్లు మేర కులస్తులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. దుబ్బాక నియోజకవర్గంలోని సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘం సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**జగదేవపూర్:31డిసెంబర్(ప్రజాజ్యోతి)**



సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు అక్కారం సత్తయ్య, ప్రధాన కార్యదర్శి పోచయ్య, జిల్లా నాయకులు శంకర్ అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ గత ఇరవై రోజుల నుండి సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగస్తులు సమ్మె చేయడం వల్ల కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థులకు విద్య బోధన తరగతులు ఆగిపోయినట్లు చెప్పారు. పరీక్షల సమయంలో ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులకు నష్టం జరుగుతుందని వివరించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలోకి ఇతర ప్రభుత్వ పాఠశాలల నుంచి రోజు కొంతమంది ఉపాధ్యాయులను పంపించడం వల్ల ఉపాధ్యాయులు అక్కడ ఇక్కడ న్యాయం చేయలేకపోతున్నారని వివరించారు.

## 25పైసల నానాలతో 2025వ సంవత్సర అద్భుత చిత్రం

**- చిత్రించి ఆవిష్కరించిన రామకోటి రామరాజు**

**- 1000కి పైగా 1998 నాటి అరుదైన నాణాలు**

**రాయపోల్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి**



గత 26 సంవత్సరాల క్రితం వాడిన నాణాలతో ఆంగ్ల సంవత్సరాలకి స్వాగతం పలుకుతూ 2025 సంవత్సరం చిత్రాన్ని వినూతన ఆలోచనకు శ్రీకారం చుట్టి 1998 సంవత్సరంఅలనాటి 1000కి పైగా నాణాలు 25పైసలు (చారాణాలు) ఉపయోగించి 5అడుగుల పొడవుతో 2025 సంవత్సరాన్ని అత్య అద్భుతంగా చిత్రించి రామకోటికార్యాలయంలో ఆవిష్కరించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఈ ఆంగ్ల నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు కూడా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ తమ వృత్తిలో ఉన్నత శిఖరాలకు ఎదిగి అనుకున్న లక్ష్యం చేరుకోవాలన్నారు. భగవన్నామాన్ని స్మరించడం మరవొద్దన్నాడు.

## పేకాట స్థావరం పోలీసులు దాడి

**జగదేవపూర్:31డిసెంబర్(ప్రజాజ్యోతి)**

పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి నలుగురిని అరెస్ట్ చేసి రూ. 80,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. ఎస్ఐ చంద్రమోహన్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో కొంతమంది పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం రాత్రి పేకాట స్థావరంపై దాడి చేసి నలుగురు పేకాటరాయళ్లను అదుపులో తీసుకున్నట్లు తెలిపారు. వారి నుండి రెండు బైకులు సెల్ ఫోన్ లను రూ. 80 వేల నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా పేకాట ఆడితే సమాచారం అందించాలని కోరారు. అలాగే డ్రగ్స్, గంజాయి విక్రయిస్తే సమాచారం అందించాలని కోరారు.

## హెచ్1 యూనియన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా గాలి రమేశ్

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**



తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ (హెచ్1) యూనియన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా ఎంపిహెచ్ఈఓ గాలి రమేష్ ను నియమిస్తూ మంగళవారం రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి సాయి రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు జిల్లా అధ్యక్షునిగా పనిచేసిన మమ్మద్ జాకీర్ హుస్సేన్ ఉద్యోగ విరమణ పొందడంతో రమేష్‌ను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలో వైద్య ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తమ నియామ కానికి సహకరించిన సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్, యూనియన్ సలహాదారులు భరత్ సత్యనారాయణ, సిరాజుద్దీన్, జిల్లా జనరల్ సెక్రెటరీ మహేందర్, ఉపాధ్యక్షులు నక్క రాములు, సంఘం నాయకులు సామ్రాజ్యం, రమాదేవి, రాజ్ కుమార్, లింగం గౌడ్, జితేందర్ రెడ్డి, భాస్కర్ మల్లేశం, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దిశ చాలా కీలకం చేర్యాల సిఐ శ్రీను

**చేర్యాల ప్రజాజ్యోతి :**




రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ - కాలేజ్ లో మంగళవారం విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు చేర్యాల సీఐ ఎల్. శ్రీను, హుస్నాబాద్ షీటీమ్ బృందం ఈ సందర్భంగా చేర్యాల సిఐ శ్రీను ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దన్నారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను గురువులను గౌరవిం చాలని సూచించారు. ఇష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని జీవితంలో మంచిగా స్థిరపడతారని తెలిపారు. తాత్కాలిక ఆనందం గురించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. క్లాస్ రూమ్ లలో అందరితో కలిసి ఉండాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్కు లేదా హెడ్మాస్టర్ కు తెలియపరచాలి. లేకపోతే స్థానిక పోలీసులకు, షీటీమ్స్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మనవి చందు ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ లో ఘనంగా ముందస్తు 2025 నూతన సంవత్సర వేడుకలు

**హుస్నాబాద్, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి):**



సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు ఒత్తిడి నుండి ఉపశమనం కలగడమే కాకుండా రోజు వారి కార్యక్రమాలను చేపట్టడానికి ఉత్సాహం కల్గిస్తుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. నరేందర్ రెడ్డి స్థానిక హనుమాన్ నగర్ లోని అల్ఫోర్స్ హై స్కూల్ లో అట్టహాసంగా నిర్వహించినటువంటి ముందస్తు నూతన సంవత్సర వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 సంవత్సరంలో అల్ఫోర్స్ విద్యా సంస్థల వారి ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు చాలా చక్కటి ఫలితాలతో పాటు భారత దేశంలోని ప్రఖ్యాతిగాంచిన విద్యా సంస్థల్లో సీట్లు సాధించడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటి ఆశయ సాధనకై కృషిచేసి తల్లిదండ్రులను తృప్తి పరచాలని అన్నారు. ప్రతి విద్యార్థి కూడా తప్పనిసరిగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం కాకుండా వాటిలో పాల్గొనేందుకు ఆసక్తి కనబరిచి విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. 2025 సంవత్సరంలో ప్రతి ఒక్కరూ విజయాన్ని సాధించాలని కుటుంబానికి ఖ్యాతి తేవాలని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రుల మాటలను అనుసరిస్తూ ఉపాధ్యాయుల మాటలకు గౌరవం ఇస్తూ వారు తెలిపినటువంటి మార్గాన్ని అనుసరించి వారి లక్ష్యాన్ని చాలా సులభంగా సాధించి ఉత్తమ జీవితాన్ని అనుభవించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, గేయాలు చాలా ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న యువకుడు అరెస్ట్

**చేర్యాల ప్రజాజ్యోతి :**



చేర్యాల పట్టణ కేంద్రంలో గంజాయి విక్రయిస్తున్న యువకుడిని అదుపులోకి తీసుకొని 490 గ్రాముల గంజాయి, ఒక మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నట్లు చేర్యాల సీఐ ఎల్. శ్రీను తెలిపారు. మంగళవారం చేర్యాల సర్కిల్ కార్యాలయంలో ఎస్ ఐ నీరేష్ తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ కేంద్రానికి చెందిన శ్రీధర్ అనే యువకుడు యాదవ నగర్ ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్నాడని సమాచారంతో రావడంతో సిద్ధిపేట టాస్క్ ఫోర్స్ అధికారులు, చేర్యాల పోలీసులు కలిసి అరెస్టు చేసినట్లు తెలిపారు. అతన్ని విచారించగా హైదరాబాద్ నుండి మిత్రుని సహాయంతో గంజాయిని తెచ్చి చేర్యాల ప్రాంతంలో విక్రయి స్తున్నట్లు తెలిపాడని, అతన్ని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించ నున్నట్లు సీఐ తెలిపారు. చేర్యాల ప్రాంతంలో వరుసగా గంజాయి కేసులు నమోదవుతున్నాయని, ఎక్కువగా యువకులే గంజాయిని సేవిస్తూ, విక్రయిస్తున్న నేపథ్యంలో పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనించాలని, చేర్యాలను గంజాయి రహిత ప్రాంతంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఐ శ్రీను కోరారు.

# దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించిన

**- థిన్ పాండే కోఆర్డినేటర్ దాతర్ పల్లి భాస్కర్**

**రాయపోల్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి**

రైతులు వ్యవసాయంలో రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని దేశ్ పాండే ఫౌండేషన్ కో ఆర్డినేటర్ దాతరపల్లి భాస్కర్ అన్నారు. మంగళవారం రాయపూర్ మండల కేంద్రంలో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వాడుతున్న రసాయన, పురుగుమందులు వలన భూమి వాతావరణం కలుషిత కావడం దీనివలన రైతుల ఆరోగ్యం, భూమి ఆరోగ్యం దెబ్బతిని అవకాశం ఉంది. రైతులకు దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరిస్తూ, వర్మి కంపోస్ట్ తయారీ దాని ఉపయోగాలు, బయోచార్ ఉపయోగాలు, అధిక సాంద్రత పత్తి గురించి, కాటన్ టర్మినేషన్ గురించి, మహిళ సాధికారత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఇలాంటి పద్ధతులు రైతులు పాటిస్తే భూసారని



పెంచుకొని పంట దిగుబడి పెంచుకోవచ్చని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పియు మేనేజర్, ఎఫ్ఎఫ్ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ పీడీగా మాణిక్యం భాధ్యతలు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించిన పీడీ

**మెదక్ (ప్రజాజ్యోతి )డిసెంబర్ 31**

టీజీ రెడ్కో జిల్లా మేనేజర్ గా సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో పనిచేసి గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ)గా మాణిక్యం పదోన్నతిపై జిల్లాకు వచ్చారు. మంగళవారం నాడు ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన జిల్లాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గృహ నిర్మాణ శాఖ డి ఈ యాదగిరి, ఏఈ విద్యాసాగర్, వర్క్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ,గృహ నిర్మాణ శాఖ సిబ్బంది ఉన్నారు.



# ఒక్క సంవత్సరం కాంగ్రెస్ పరిపాలనలో ప్రజల సంతోషంగా ఉన్నారు

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు సైమన్**

**నారాయణఖేడ్:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం అయినప్పటికీ ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సైమన్ తెలిపారు. మంగళవారం మనూర్ మండలంలోని ఎల్గోయ్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సైమన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పరిపాలనలో దళితులు బడుగు బలహీన వర్గాలు ప్రజలందరూ చాలా సంతోషంగా ఉన్నారని, రానున్న రోజులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, బడుగు బలహీనవర్గాల కోసం కష్టపడే నాయకుడు ఉన్నాడని అన్నారు, మండల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు, కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీనవర్గాల కోసం పని చేసే పార్టీ అని, ప్రతిపక్షం నాయకులు అప్పుడే ప్రజలకు రెచ్చగొడుతున్నారని, మా ప్రభుత్వము ఏర్పడి సంవత్సరం అయినప్పటికీ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించమని తెలిపారు. ఇక ముందు ఇచ్చిన హామీలు అన్ని అమలు అయ్యే విధంగా మన ముఖ్యమంత్రి పని చేస్తున్నారని తెలిపారు. రైతుల కూడా త్వరలోనే రెండు లక్షల రుణమాఫీ



అవుతుందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

# పార్టీ బలోపేతానికి సమిష్టి కృషి చేయాలి జిల్లా బిజెపి ఓబిసి జనరల్ సెక్రటరీ రాములు

**అందోలు, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి):**

పట్టణ పరిధిలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు నాయకులు సమిష్టి కృషి చేయాలని పార్టీ సంస్థాగత ఎన్నికల సమాయత్తం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా బిజెపి ఓబిసి మోర్చా జనరల్ సెక్రటరీ రాములు అన్నారు. అందోలు-జోగిపేట పట్టణంలో పార్టీ పట్టణ అధ్యక్షులు గోపన్ పల్లి శివశంకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఓబీసీ జనరల్ సెక్రటరీ రాములు హాజరై ప్రసంగించారు. పార్టీలో సంస్థాగతంగా జరుగుతున్న ఎన్నికల విధివిధానాలను ఆశావహులకు వివరించి చెప్పారు. అనంతరం ఆశవహుల పేర్లు నమోదు చేసుకుని పార్టీ



బలోపేతం పై సూచనలు సలహాలు చేసారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాల గురించి చర్చించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ చంద్రశేఖర్, ప్రభాత్, సుమన్, ఆంజనేయులు యాదవ్, గాజులఅనిల్ జగన్నాథం, మానయ్య, సుజిత్ కుమార్, పాపయ్య, రవి, గడ్డమీద రాజు తదితరులు పాల్గొన్నారు.

# సివి రామన్ విద్యార్థుల నూతన సంవత్సర ఆహ్వాన వినూత్న ప్రదర్శన



**హుస్నాబాద్, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి):**

సర్ సివి రామన్ హైస్కూల్ విద్యార్థులు 2024 ఆంగ్ల సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన ఆంగ్ల సంవత్సరం 2025 కు ఆహ్వానం పలకడంలో వినూత్న ప్రదర్శన చేశారు. విద్యార్థులందరు 2025 లాగా కూర్చోని మరియు బురదలో నుండి తామర పుష్పం ఏ విధంగా వికసిస్తుందో 2025 సంవత్సరాన్ని అందరి జీవితాలు వికసించాలనే విధంగా విద్యార్థులు తామర పుష్పంలాగా ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన కళను అందరు మెచ్చుకొన్నారు. ప్రదర్శించిన విద్యార్థుల ఒదరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయణ రెడ్డి అభినందించారు. క్రొత్త సంవత్సరం అందరి జీవితాలలో నూతన కాంతులు వెదజల్లాలని అన్నారు. ఈ కార్య క్రమంలో పోషకులు, ఉపాధ్యాయులు, విద్యార్థి బృందం పాల్గొన్నారు.

# అపోలో కళాశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుక




**హుస్నాబాద్, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ పట్టణంలోని అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మంగళవారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలను కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ వేముల గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల యాజమాన్యం అధ్యాపక బృంధంతో కలిసి విద్యార్థులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకుని స్వీట్లు పంపిణీ చేశారు. గణేష్ మాట్లాడుతూ విద్యార్థులు గడిచిన సంవత్సరంలో జరిగిన లోటుపాట్లనుసరిదిద్దుకుంటూ వచ్చే నూతన సంవత్సరంలోకి అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో కళాశాల అధ్యాపక బృదం వేముల సమత, ప్రసాద్, మనూష, సుజాత, ఆధ్యాపకేతర బృదం అరుణ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో బిజెపి యువ నాయకుడు మృతి

**నంగునూరు.. (ప్రజా జ్యోతి )**

అప్పలాయచెరువు గ్రామానికి చెందిన గట్టు రవీందర్ మృతి(33) వ్యవసాయం చేస్తూ జీవన్ సాగిస్తున్నాడు ఈరోజు వ్యవసాయ పొలంలో పనులు చేస్తుండగా' గుండె పోటుకు గురై అక్కడికక్క డే మృతి చెందాడు. బిజెపి ఓబిసి మండల అధ్యక్షునిగా గట్టు రవీందర్ పని చేస్తున్నాడు. మృతునికి భార్య. రాధిక ముగ్గురు కుమార్తెలు ఉన్నారు



## ఉద్యోగులందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

**– టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్**

మెదక్ ( ప్రజాజ్యోతి )



జిల్లాలోని అన్ని వర్గాల ఉద్యోగులకు, అధికారులకు, విశ్రాంత ఉద్యోగులకు ప్రజా ప్రతినిధులకు మరియు పట్టణ పుర ప్రముఖులకు టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 నూతన సంవత్సరంలో జిల్లా అన్ని వర్గాల ఉద్యోగులతో పాటు ప్రజలందరికీ వారి ఆకాంక్షలు ఆశయాలు నేరే విధంగా భగవంతుడు శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని ప్రధానంగా విద్యార్థులు వారు ఎంచుకున్న రంగాలలో లక్ష్యాన్ని సాధించే విధంగా ప్రయత్నాలు తీవ్రతరం చేయాలని, నిరుద్యోగులు ఉద్యోగ ప్రయత్నాలలో సఫలీకృతం కావాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సర దినాన వారి వారి కుల మతాలకు చెందిన ఇష్టదైవాలను దర్శించి లేదా ప్రార్థించి కుటుంబ సభ్యులతో బంధుమిత్రులతో ఆనందంగా గడపాలని కోరారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**– జిల్లా పాలనాధికారి రాహుల్ రాజ్**



మెదక్ (ప్రజాజ్యోతి )

మెదక్ జిల్లా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి వచ్చే జిల్లా అధికారులు, మండల అధికారులు వాళ్ళ స్టాఫ్ మరియు వివిధ సంస్థల ప్రతినిధులు అందరు కూడా బొకేస్, స్వీట్స్, డ్రైఫ్రూట్స్ బాక్సెస్ బదులుగా బుక్స్ మరియు పెన్స్ తేవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అలా వచ్చిన బుక్స్ మరియు పెన్స్ లను అవసరం ఉన్న ప్రభుత్వ పాఠశాల పిల్లలకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడానికి ప్రతి ప్రభుత్వ అధికారి నిజాయితీగా, నిస్వార్థంగా కృషిచేసి ప్రజల మన్ననలు పొంది పారదర్శకమైన ప్రజాపాలనను అందించి ప్రజలకు చేరువ కావాలని సూచించారు.

## సెగ్మెంట్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**– ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్**

మెదక్ (ప్రజాజ్యోతి )



మెదక్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ సుఖ సంతోషాలతో ప్రశాంతమైన వాతవరణంలో నిర్వహించు కోవాలని సూచించారు. అదేవిధంగా 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# అక్రమ మద్యం పట్టివేత నారాయణఖేడ్ ఎక్సైజ్ సీఐ రఘునాథ్ రెడ్డి

నారాయణఖేడ్:

కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమంగా మద్యం తరలిస్తున్న సమయంలో నారాయణఖేడ్ పట్టణం శివారులోని పోలీస్ సిబ్బంది తనిఖీ చేస్తుండగా అక్రమ మద్యం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ రఘునాథరెడ్డి తెలిపారు. నారాయణఖేడ్ పట్టణానికి చెందిన కల్లేవల్లి రవికుమార్ నూతన సంవత్సరం వేడుకల కోసం బీదర్ నుంచి 12 లీటర్ల మద్యం బాటిల్ తరలిస్తుండగా పట్టణంలోని ఎక్సైజ్ సిబ్బంది తనకి చేస్తుండగా పట్టుబట్టాడు. అనంతరం ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ అక్రమ మద్యం ఎవరు తరలించిన వారి పైన చట్టరీత్యా చర్యలు చేపడతామని తెలిపారు. మద్యం బాటిల్ నీ స్వాధీనం చేసుకొని ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు కుమార స్వామి, పవన్ కుమార్, వాయిదుద్దీన్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# రైల్వే బ్రిడ్జి కాంట్రాక్టర్ ఇస్తారాజ్యం

- **ప్రభుత్వం నాది నాది నా ఇష్ట రాజ్యం రైల్వే కాంట్రాక్టర్**
- **ప్రముఖ పత్రికల అండతోనే ఇష్టారాజ్యంగా రైల్వే కాంట్రాక్టర్ మట్టి అమ్మకాలు**
- **సెంట్రల్ గవర్నమెంట్ రైల్వే బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తూ కాంట్రాక్టర్లను టెండర్లు పిలిస్తే అక్రమంగా మట్టి అమ్మకాలు జరుగుతున్నారు**

మనోహరాబాద్, డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి )

సెంట్రల్ రైల్వే కాంట్రాక్టర్ ఇష్ట రాజ్యాంగ రైల్వే బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తుండగా దీంట్లో భాగంగా కాంట్రాక్టర్లు కొందరు. ప్రముఖ పత్రికల అండతో ఎలాంటి అనుమతులు లేకుండా నేషనల్ ప్రభుత్వ అధికార మట్టిని పక్కదారి పట్టిస్తూ అటవీ ప్రాంతంగా అట్టెం మాఫియా దారులు ఇష్టానుసారంగా అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్నారు. నెలల రోజుల నుంచి అక్రమ మట్టి నడుస్తుంటే రెవెన్యూ అధికారులు మామూలు తీసుకొని మాకు ఏమి తెలియదు అన్నట్లుగా వ్యవహరిస్తూ. పలుమార్లు పలువురు ఫిర్యాదు చేసినా రెవెన్యూ అధికారులకు పట్టించుకోకపోవడంతో ఆదివారం అర్ధరాత్రి విలేకరుల ఫిర్యాదు మేరకు, తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగాకృష్ణ రంగంలోకి దిగి 9 9 టిప్పర్ లారీలను సిజ్ సీజ్ చేసి అర్ధరాత్రి సమయంలో పోలీస్ స్టేషన్కు తరలించారు. నిత్యం మండలంలో పగలు రాత్రి తేడా లేకుండా మట్టి మాఫియా దారులు ఇష్టారాజ్యంగా మట్టిని తరలిస్తుంటే స్థానిక ఎస్సైలు పట్టించుకోకపోవడంతో ఏకంగా సిఐ రంగంలోకి దిగుతూ టిప్పర్లు సీజ్ చేస్తూ తగిన ఫలితం చూపిస్తున్నారు. పలువురు గ్రామ ప్రజలు సీఐపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అనుమతులు లేకుండా అడవి ప్రాంతం కానీ ఎక్కడి నుంచి అయినా మట్టి తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగాకృష్ణ తెలిపారు.



# న్యాయవాదుల దీక్ష ఫలించింది



గద్వాల్,(ప్రజా జ్యోతి) డిసెంబర్ 31:

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గత 14 రోజుల నుండి న్యాయవాదులంతా కలిసి దీక్షను చేపట్టడం జరిగింది.జిల్లా కోర్టును పూటన్ పల్లి స్టేజి సమీపంలో ఉన్నటువంటి స్థలంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో కోర్టును నిర్మించాలని అక్కడ స్థలాన్ని కేటాయించడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏదైతే బిఆర్ఎస్ ప్రభుత్వంలో స్థలాన్ని కేటాయించడం జరిగిందో ఆ స్థలంలో కోటను నిర్మించాలని ప్రకటించడంతో న్యాయవాదులంతా కలిసి అక్కడ కోర్టు నిర్మించవద్దు అంటూ మాకు పిజెపి క్యాంపులోనే జిల్లా కోర్టునునిర్మించాలని,అందరికీ అనుకూలంగా అక్కడున్నటువంటిస్థలము బాగుంటుంది అని దీక్షచేపట్టడంజరిగింది.ఇట్టి విషయమును నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ.సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గద్వాలలో న్యాయవాదుల యొక్క దీక్ష చేపట్టినటువంటి విషయమును ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో అటు దీక్షనువిరమించినట్టు వారు అనుకున్నటువంటి స్థలంలోనే జిల్లా కోర్టును నిర్మించాలనిముఖ్యమంత్రి తెలిపినట్టుగా ఎంపీ మల్లు రవి,సంపత్ కుమార్ బార్ అసోసియేషన్ కు ఫోన్ ద్వారా తెలపడం జరిగింది.దీంతో దీక్ష చేస్తున్న న్యాయవాదులు వారి దీక్షను విరమించారు.



# ఘనంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి జన్మదిన వేడుకలు

జడ్చర్ల : డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి)

జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి జన్మదిన వేడుకలను జడ్చర్ల నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా నియోజకవర్గంలోని జడ్చర్ల బాలానగర్ రాజాపూర్ నవాబుపేట మిడ్జిల్ ఊరుకొండ మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా జడ్చర్ల మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేదికల వద్ద కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు ఈ సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ సమస్త వారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే అభిమానులు రక్తదానం చేశారు పలుచోట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరుపేదలకు దుస్తుల పంపిణీ అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తన జన్మదినం సందర్భంగా కుటుంబ సమేతంగా అరుణాచల దేవాలయాన్ని



దర్శించుకున్నారు జన్మదిన వేడుకల్లో బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు నిత్యానని బాల్రెడ్డి రాజా పెద్ది బాలకృష్ణ మినాజ్,మహమ్మద్, మహమ్మద్ ఆసిఫ్,అల్వాల్ రెడ్డి రాజేందర్ గౌడ్ కృష్ణయ్య బుక్క వెంకటేష్ బాద్మి రవిశంకర్ భరత్ మధుసూదన్ రెడ్డి మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అనిరుద్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ లో జూనియర్స్ కబడ్డీ లో రాష్ట్రస్థాయి మూడో స్థానం సాధించిన నాగర్ కర్నూల్ జిల్లా జట్టుకు ఘన సన్మానం

జడ్చర్ల : డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి)

జనగామ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్స్ బాలుర కబడ్డీ ఛాంపియన్ షిప్ లో నాగర్ కర్నూల్ జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించి తమ ఆట తీరుతో యావత్ తెలంగాణలో అందరి దృష్టిని ఆకర్షించింది జిల్లా జట్టు రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించిన బాలుర కబడ్డీ జట్టు క్రీడాకారులను నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మంగళవారం ఊరుకొండ మండలంలో క్రీడాకారులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ కబడ్డీ క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉందని క్రీడాకారులు ఇలాగే కష్టపడి ముందుకు వెళ్లాలని రాబోయే రోజుల్లో రాష్ట్రంలోనే నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ జట్టు మొదటి స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు తన వంతు పూర్తి సహాయ సహకారాలు క్రీడాకారులకు అందజేస్తానని వారికి ఎలాంటి అవసరం ఉన్న తనను సంప్రదించాలని అలాగే రాష్ట్రంలోనే



నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ జూనియర్స్ మూడో స్థానంలో సాధించడంలో కీలక భూమిక పోషించిన కోచ్ గణేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్ ఉపాధ్యక్షులు మ్యకాల శ్రీనివాసులు ఆర్గనైజ్ సెక్రెటరీ రమేష్ మోహన్ లాల్, ప్రకాష్, కోచ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన నూతన సంవత్సర సందడి





-ఆఫర్లతో ఆకట్టుకుంటున్న బేకరీ వ్యాపారులు

-బొకేలు,పండ్లకు పెరిగిన డిమాండ్

-దుకాణాల్లో జోరందుకున్న కొనుగోళ్లు

నాగర్ కర్నూల్, డిసెంబర్ 31(ప్రజా జ్యోతి)

మరో కొత్త సంవత్సరానికి సమయం ఆసన్నమైంది 2024 కు వీడ్కోలు పలుకుతూ 2025 కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికెందుకు ప్రతి ఒక్కరు ఉత్సాహంగా ఉన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కేంద్రంతో పాటు పట్టణాలలో,గ్రామాలలో బేకరీల వద్ద కేకులకు,హొటళ్ళ వద్ద బిర్యానీలకు డిమాండ్ పెరిగింది.షాపుల వద్ద,ప్రధాన రోడ్లపై ముగ్గులు వేసేందుకు కావలసిన రంగుల అమ్మకాలు ముమ్మరంగా జరుగుతున్నాయి.యువత కేకులు కట్ చేసేందుకు,న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపేందుకు పలు సెంటర్లలో ఏర్పాట్లు చేస్తూ సందడి చేశారు.ఈ నేపద్యంలో నాగర్ కర్నూల్ పట్టణంలో మంగళవారం మార్కెట్ యార్డ్ అంతా రద్దీగా కనబడింది.పువ్వుల ధరలు సాధారణం కన్నా 50% అధికంగానూ,స్వీట్లు,కేకులను వ్యాపారులు గత ఏడాది కన్నా రెంటిపు ధరలకు విక్రయిస్తున్నారు.ఇక బొకేలు,పండ్లకు గిరాకీ పెరిగింది,వస్త్ర దుకాణాలు,గృహోపకరణలు,ఫాన్సీ వస్తువుల షాపుల్లో రద్దీ కనబడింది. ప్రధానంగా యువత కొనుగోళ్లతో బేకరీ దుకాణాలు సందడిగా మారాయి,బేకరీ యజమానులు యువతను ఆకట్టుకునేందుకు వినూత్నమైన రీతిలో ఏర్పాట్లు చేశారు.న్యూ ఇయర్ సంబరాలకు ప్రతి ఒక్కరు ఏర్పాట్లు చేసుకుంటున్న తరుణంలో విందు,వినోదాలే ప్రధాన ఆకర్షణగా నిలువనున్నాయి.

## వరినారు సంచి తలపై పడి రైతు మృతి

కొడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 31



పొలంలో వరి నారు మోస్తుండగా వరి నారు సంచి తలపై పడడంతో రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని వెంకటాపూర్ బి గ్రామంలో మంగళవారం రోజున చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే ఎస్సై రంజిత్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వెంకటాపూర్ గ్రామానికి చెందిన తలారి కృష్ణ 45 మంగళవారం రోజున కూలీలతో కలిసి పొలంలో వరి నాటు వేయడానికి వెళ్లారు కూలీలు వరి నాటు వేస్తుండగా వరి నారు సంచిని కృష్ణ మోసుకొని వెళుతుండగా పొలం గెట్టు పై నుండి కృష్ణ కింద పడ్డాడు అదే క్రమంలో వరి నారు సంచి కృష్ణ తలపై పడడంతో ఊపిరాడక కృష్ణ మృతి చెందాడు మృతుని భార్య తలారి వినోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు.

## శివ్వంపేట మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

– మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త.

శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 31



శివ్వంపేట మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ,,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి మామిడి నవీన్ గుప్త మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ సుఖ సంతోషాలతో ప్రశాంతమైన వాతవరణంలో నిర్వహించు కోవాలని సూచించారు. అదే విధంగా 2025 సంవత్సరంలో ప్రజల ందరికీ మంచి కలగాలని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

– సిఐ రంగాకృష్ణ గౌడ్




శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 31

ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన తూప్రాన్ సిఐ రంగాకృష్ణ గౌడ్, మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ సుఖ సంతోషాలతో ప్రశాంతమైన వాతవరణంలో నిర్వహించు కోవాలని సూచించారు. అదే విధంగా 2025 సంవత్సరం లో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు:జిల్లా అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ



**గద్వాల డిసెంబర్ 31(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఉద్యోగం చేసే ప్రతి వ్యక్తి పదవీ విరమణకు చేరుకుంటారని,వారి ఉత్తమ సేవలే వారికి గుర్తింపు తీసుకువస్తాయని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. మంగళవారం ఐడిఓసి తమ ఛాంబర్ నందు జిల్లా క్రీడా అధికారి బి.ఎస్ ఆనంద్ గారి పదవీ విరమణ సందర్భంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,బి.ఎస్. ఆనంద్ గారు గద్వాల జిల్లాలో క్రీడా రంగంలో చేసిన కృషి, క్రీడా కార్యక్రమాలలో అందించిన మార్గదర్శకత అభినందనీయమైనవి అని ప్రశంసించారు. ఆయన వ్యక్తి గతంగా, వృత్తి పరంగా ఉత్సాహ భరితంగా ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొనివారని అన్నారు. రిటైర్మెంట్ పొందిన తరువాత భవిష్యత్ జీవితం బాగుండాలని, ఆయు రారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగా రావు, ఎ.ఓ వీర భద్రప్ప, అధికారులు, సిబ్బంది,పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ సర్వే పరిశీలించిన ఎంపీడీవో జానయ్య



**కృష్ణ, డిసెంబర్ 31( ప్రజా జ్యోతి):**

కృష్ణ మండలం గుడేబల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని మారుతి నగర్ లో ఎంపీడీవో జానయ్య మంగళవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను ఎంపీడీఓ జానయ్య పరిశీలించారు.ఈ సందర్భంగా మండలంలో సర్వే దాదాపుగా పూర్తి అయిందని తెలిపారు. ఈ సర్వే లో మురహరి దొడ్డి పంచాయతీ కార్యదర్శి రాజు, పంచాయతీ వర్కర్ సి తిమ్మప్ప (తిమ్మరాజు) తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానం వినోదంతో విద్యార్థుల్లో చైతన్యం

**- మాంటిస్సోరి పాఠశాల డైరెక్టర్ రవి ప్రకాష్**

**- ఘనంగా వింటర్ ఫెస్ట్ వేడుకలు**




**అలంపూర్ డిసెంబర్,31(ప్రజా జ్యోతి):**

విజ్ఞానం వినోదంతోనే విద్యార్థుల్లో చైతన్య, సామాజిక స్పృహ లభిస్తుందని మాంటిస్సోరి పాఠశాల డైరెక్టర్ కె.ఎన్.వి.రవి ప్రకాష్, ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ పట్టణంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం వింటర్ ఫెస్ట్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో మూడు రోజుల పాటు కొనసాగిన ఈ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందరినీ ఉత్సాహభరితమైన వాతావరణంలోకి తీసుకెళ్లాయి.వింటర్ ఫెస్ట్ మొదటి రోజున ఇంగ్లీష్ నైట్ కార్యక్రమం నిర్వహించచారు. ఇందులో విద్యార్థులు ఇంగ్లీష్ నాటికలు, పాటలు వంటి కార్యక్రమాలతో తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. రెండవ రోజు ఫన్ గేమ్స్ నిర్వహించబడ్డాయి.ఈ ఆటలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులతో సంతోషంగా గడిపారు.మూడవ రోజు పాఠశాల ఆవరణంలో సంప్రదాయ,ఆధునిక సాంస్కృతిక కార్యక్రమాలతో కళకళలాడింది. ప్రధానోపాధ్యాయురాలు పి. నాగలక్ష్మి , పాఠశాల డైరెక్టర్ కె. యన్.వి.రవి ప్రకాశ్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థుల నైపుణ్యాలను అభినందించారు. విద్యార్థులు వివిధ నృత్యాలను ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. ఫ్యాషన్ షో, హూప్ డ్యాన్స్, పిరమిడ్స్ వంటి వినూత్న ప్రదర్శనలు ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ప్రదర్శించిన క్లాసికల్ డ్యాన్స్ కళా నైపుణ్యానికి అద్దం పట్టింది. వేడుకల చివర్లో నిర్వహించిన క్యాంప్ ఫైర్ కార్యక్రమం అందరికీ మరపురాని అనుభూతిని కలిగించింది. విద్యార్థులు తరగతుల వారీగా క్యాంప్ ఫైర్ చుట్టూ తిరుగుతూ నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ వేడుకలు విద్యార్థుల్లో సృజనాత్మకత, సంఘటిత భావం, మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో దోహదపడ్డాయి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించి, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి కీలకమని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు పి నాగలక్ష్మి మరియు పాఠశాల డైరెక్టర్ కె.యన్.వి.రవి ప్రకాశ్ విద్యాలకు, ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ కె.యన్.వి.రవి ప్రకాశ్ కార్యక్రమాలను విజయ వంతం జేయడానికి దోహద పడిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు**

**నాగర్ కర్నూల్,డిసెంబర్ 31 ప్రజా జ్యోతి**



విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే. సీతారామారావు ఆకస్మికంగా తనకి నిర్వహించారు.ఈ సందర్భంగా వంట గదిని పరిశీలించి వండిన అన్నం కూరలను పరిశీలించి స్టోర్ రూమ్ లో నిల్వ ఉన్న బియ్యం,ఇతర వంట సామాగ్రిని పరిశీలించారు. గురుకులల్లో 40% డైట్ చార్జీలు పెంచినందున విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన భోజన అందించాలని అన్నారు. అనంతరం తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి విద్యార్థులు ప్రతిభను గుర్తించి,విద్యార్థులు బాగా చదివి మంచి స్థాయికి ఎదగాలన్నారు.ఆయన వెంట జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్,జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్,గురుకుల పాఠశాలల అధికారులు పాల్గొన్నారు.



# కులాదరిత జనగణనతోనే సామాజిక న్యాయం

- జిల్లా అదనపు కలెక్టర్ యం సుదీర్ కు వినతి పత్రం
- బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్
- బియంయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్



**పరిగి, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి):**

వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ ద్వారా భారత రాష్ట్రపతికి మెమోరాండం పంపించడం జరిగింది. 1931 నుండి ప్రస్తుతం 2024 వరకు దేశంలో సగభాగం ఉన్న బీసీలకు కులగణన చేయకపోవడానికి వ్యతిరేకంగా దేశంలో కుల గణన చేయాలని జనాభా ప్రతిపదికన వారి 52 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని దేశమంతటా భారత్ ముక్తి మోర్చా అర్పివిఎం ఓబీసీ మోర్చా బియంయం ఆధ్వర్యంలో డిసెంబర్ 31న దేశం అంతట భారత్ బంద్ లో భాగంగా అన్ని జిల్లాల్లో కలెక్టర్ల ద్వారా రాష్ట్రపతికి వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ కి మేమరండం ఇచ్చారు. ఈ సందర్భంగా బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్ మాట్లాడుతూ ఈవీఎంల ద్వారా పీపుల్ రిప్రెజంటేటివ్ యాక్ట్ 1951 కు వ్యతిరేకంగా కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహిస్తుందని, ప్రజాస్వామ్యాన్ని ఓటు హక్కును హత్య చేస్తుందని, కేంద్ర ఎన్నికల కమిషన్ 08అక్టోబర్ 2013న సుప్రీంకోర్టు తీర్పు ద్వారా ఈవీఎం మిషన్లో ద్వారా పారదర్శకమైన ఖచ్చితమైన ఎన్నికలు జరగవు అని సుప్రీంకోర్టు చెప్పిన కూడా సుప్రీంకోర్టు తీర్పును పాటించకుండా దేశ పౌరుల ఓటు హక్కును జీరో చేస్తుందని అన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఈవీఎంలకు వ్యతిరేకంగా బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించి ఓటు హక్కును కాపాడాలని కోరారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై పార్లమెంట్ లో అనుచ్చితంగా వాక్యాలు చెయ్యడానికి వ్యతిరేకంగా దేశం లో అశాంతి కలిగి ఉన్నదని రాష్ట్రపతి కేంద్ర హోం మంత్రి పై రాజ్యాంగబద్ధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజాస్వామ్యమ ను ఓటు హక్కును కాపాడవలసిందిగా విన్నపించారు. ఈ కార్యక్రమంలో భారత్ ముక్తి మోర్చ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్, దోమ మండల అధ్యక్షులు రవీందర్ నాయక్, బీఎంపీ పార్టీ మండల నాయకులు ఎం రవీందర్ నాయక్, బాబ్య నాయక్, భరత్ ముక్తి మోర్చా జిల్లా అధ్యక్షులు రాథోడ్ సూర్య నాయక్, బివిఏం జిల్లా అధ్యక్షులు అరుణ్ నాయక్, కొర్ర బాలకృష్ణ నాయక్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవం

-అయ్యప్ప స్వామి దీవెనలు అందరిపై ఉండాలి
-తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**తాండూర్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి:-**

తాండూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దంపతులతో పాటు కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. భారీగా తరలివచ్చిన అయ్యప్ప స్వాముల నృత్యాలు, భక్తుల ఆటపాటలు అందరినీ అలరించాయి. స్వామి వారి సంకీర్తనలు, భజనల మధ్య అయ్యప్ప స్వామి పల్లకీ సేవ అంగరంగ వైభవంగా కొనసాగింది. అయ్యప్ప స్వామి నామస్మరణలతో తాండూరు పట్టణం మార్మోగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు తాండూరు నియోజకవర్గ ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. రానున్న కొత్త సంవత్సరంలో తాండూర్ నియోజకవర్గ అభివృద్ధితోపాటు నియోజకవర్గంలోని ప్రజలందరూ కూడా సుఖ శాంతులతో వర్ధిల్లాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నట్లు చెప్పారు. ఈ పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కుటుంబ సభ్యులు, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప స్వాములు, భక్తులు, అభిమానులు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేదవారికి వరం కల్యాణ లక్ష్మి పథకం

**కొడంగల్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి న్యూస్:**



మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగృహంలో కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేసిన కోడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా , అనంతరం మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో పెళ్లి చేయాలంటే లక్షలతో కూడుకున్న వ్యవహారమని అది కూడా ఆడబిడ్డ పెళ్లి చేయాలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడంతో ప్రభుత్వం పేదవారికి అండగా ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు కోడంగల్ మండలము నాగారం గ్రామానికి చెందిన ఎస్సీ ముక్కిడి లల్లప్పకు కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేశారు కార్యక్రమంలో పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి, పట్లోళ్ల మదనసింహారెడ్డి, ఈడికి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వానలు నడిపితే కఠిన చర్యలు



**(ప్రజా జ్యోతి) /ప్రతినిధి డిసెంబర్/31**

మద్యం సేవించే వాహనాలను నడిపితే కఠినమైన చర్యలతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని, కృష్ణ ఎస్ఐ నవీద్ అన్నారు. మంగళవారం కృష్ణ మండలంలోని టైరోడు చౌరస్తాలో ఎస్ఐ నవీద్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలు ఆపి, వాహనాలను పత్రాలను పరిశీలించారు. రాంగ్ రూట్లో ప్రయాణం నేరమని, వాహనదారులు రాంగ్ రూట్లో దొరికితే కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనాల పత్రాలు కలిగి ఉండాలన్నారు. లేకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసులు ఇకపై ఒక్క బైక్ పై త్రిబుల్ రైడింగ్ ఉన్న వెంటనే యాక్షన్ తీసుకుంటాము అన్నారు. అలాగే హెల్మెట్ ఉంటే ప్రాణాలని కాపాడుకోవచ్చని హెచ్చరించారు. హెల్మెట్ లేకుంటే చలాన్ తప్పదని ఎస్ఐ నవీద్ తెలిపారు.

## జిల్లా ఆసుపత్రిలో ల్యాప్రోస్కోపీ సర్జరీ



**నాగర్ కర్నూల్, డిసెంబర్ 31ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లాఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్.రఘు ఆధ్వర్యంలో ల్యాప్రాస్కోపి సర్జరీని విజయవంతంగా నిర్వహించారు. పేషెంట్ కు అత్యవసర పరిస్థితి ఏర్పడడంతో మెరుగైన చికిత్స అందించే క్రమంలో ల్యాప్రాస్కోపి ద్వారాశాస్త్ర చికిత్స నివాహించి నట్లు సూపరింటెండెంట్ డాక్టర్.రఘు తెలిపారు.

## 22వ, రోజుకు చేరిన సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె

**నాగర్ కర్నూల్,(టౌన్) డిసెంబర్ 31 ప్రజా జ్యోతి**



సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె మంగళవారం 22వ రోజు కు చేరు కుంది .సమ్మెలో భాగంగా మంగళవారం పట్టణంలోని పాత కలెక్టరేట్ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్, అంబేద్కర్ చౌరస్తా వరకు శాంతి నిర్వహించారు. అనంతరం మహిళా ఉద్యోగులతో కలిసి పురుషులు కూడా చీపుర్లు పట్టి రోడ్లను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎస్ఎ జెఏసి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మురళి,లలితా దేవిలు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని గత 22 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు.నిన్న రాష్ట్రస్థాయి ఉద్యోగులతో జరిపిన చర్చలు విఫలమయ్యాయని ప్రభుత్వం ఎలాంటి హామీ ఇవ్వలేనందున సమ్మె కొనసాగుతుందన్నారు.

## ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అయ్యప్ప స్వామి మహాపడిపూజ మహోత్సవంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్, సొసైటీ వైస్ చైర్మన్




**బషీరాబాద్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి**

తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ధర్మశాస్త్రఅయ్యప్ప స్వామి, అయ్యప్ప నగర్ తాండూర్ దేవాలయంలోమహా పాడిపూజ మహొూత్సవానికి మంగళవారం రోజు బషీరాబాద్ మండల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ వైస్ చైర్మన్ చందర్ నాయక్,బషీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి ,మాజీ సర్పంచులు దేవి సింగ్, విష్ణువర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, మోహన్, పవన్ ఠాకూర్ స్వామి, అనిల్, విష్ణు స్వామి, గోపాల్, సిద్ధార్థ, మాణిక్ రావు, శ్రీహరి, మోహన్, అయ్యప్ప స్వామి పూజలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, వివిధ గ్రామాలనుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## న్యూఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎస్ఐ అరవింద్**




**మోమిన్ పెట్ డిసెంబర్ 31(ప్రజా జ్యోతి )**

న్యూఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని మోమిన్ పేట్ ఎస్ఐ అరవింద్అన్నారు. ఎస్ ఐ. మాట్లాడుతూ డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో డిజే సౌండ్స్ పెట్టి చట్టవ్యతిరేకమైన పాల్పడకూడదని, కార్యకలాపాలకు ప్రజలకు ఇబ్బందులు కలిగించ వద్దని సూచించారు. వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహిం చుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్ల పై వెళ్ళేవారిని ఇబ్బందులకు గురి చేస్తే చట్ట రిత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాన కూడళ్లలో డ్రంకెన్ డ్రైవ్, ఆక స్మిక తనిఖీలతోపాటు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది.సూచించారు

## గత సంవత్సరం కంటే చిన్నపాటి నేరాలు ఎక్కువగా నమోదయ్యాయి


**– జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి**

**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 31(ప్రజా జ్యోతి):**



గత సంవత్సరంతో పోలిస్తే జిల్లాలో చిన్నపాటి నేరాల సంఖ్య ఎక్కువగా నమోదయాయని ఇందులో అత్యధికంగా సాదారణ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలకు సంబంధించిన కేసులు ఉన్నాయని జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి తెలిపారు. యేడాది చివరి రోజు కావడంతో మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ విలేకర్ల సమావేశం నిర్వహించి క్రైం ఇయర్ రౌండప్ వివరాలను వెల్లడించారు. జిల్లాలో గత యేడాది 3600 కేసులు నమోదు కాగా, ప్రస్తుత సంవత్సరం 4.230 కేసులు నమోదయ్యాయని, 630 కేసులు గతేడాది కంటే ఎక్కువగా నమోదైనట్లు ఎస్పీ తెలిపారు. డబ్బుల కోసం హత్య 1 కేసు నమోదు కాగా, దొంగతనాలు 2 కేసులు, వగలు ఇంటి దొంగతనాలు 14. రాత్రిపూట ఇంటి దొంగతనాలు 93. సాధారణ దొంగతనాలు 174, హత్యలు 24 కేసులు నమోదైనట్లు ఎస్పీ వివరించారు. దోషపూర్తి హత్య 1. అల్లర్లకు సంబంధించిన కేసులు 1. కిడ్నాప్ కేసులు 72. రేప్ కేసులు 64, బలమైన గాయాల పాలైన కేసులు 43, సాధారణ గాయాలైన కేసులు 499 కేసులు నమోదయ్యాయని ఎస్పీ తెలిపారు. చీటింగ్ కేసులు 301, నమ్మించి మోసానికి పాల్పడే కేసులు 1. నకిలీ కరెన్సీకి సంబంధించిన కేసులు 1. హత్యా యత్నం కేసులు 37. రోడ్డు ప్రమాదంతో మృతిచెందిన కేసులు 165. రోడ్డు ప్రమాదంలో గాయాలైన కేసులు 158. సాధారణ రోడ్డు ప్రమారాలు 28, అదర్ బీఎన్ఎ ఎస్ 866. అదర్ చ్యాన్ బీఎన్ఎస్ 1680 కేసులు నమోదైనట్లు ఎస్పీ తెలిపారు. గత సంవత్సరంతో పోల్చితే ప్రస్తుత సంవత్సరం చిన్నపాటి కేసులు ఎక్కువగా నమోదయ్యాయని, సాధారణ దొంగతనాలైన బైక్ దొంగతనాలు, భూములు విలువ పెరగడంతో దయాదుల మధ్య గొడవలు జరిగి గాయాలు కావడంతో వాటికి సంబంధించిన కేసులు ఎక్కువగా నమోదైనట్లు ఎస్పీ వివరించారు. జిల్లాలో ఎన్ఫోర్స్ మెంటు పై ఎక్కువ దృష్టి పెట్టామని, గుట్కా విక్రయాలు అరికట్టుట. ఇసుక కలవ అక్రమ రవాణాను సైతం అరికట్టడం జరిగిందని, మట్కా, జూదం పై ఉక్కు పాదం మోపామని ఎస్పీ అన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా అరికట్టేందుకు, నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు ఎక్కువ కేసులు నమోదు చేసి అక్రమార్కులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. మట్కా గ్యాంబ్లింగ్ పై 140 కేసులు నమోదు చేసి 802 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 18,60,845 రూపాయలను సీజ్ చేయడం జరిగిందని వివరించారు. జిల్లా టాస్క్‌ఫోర్సు బృంధాన్ని మరింత బలోపేతం చేసి కల్తీలను అరికట్టడంతో పాటు, అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలను నివారించేందుకు శాయ శక్తుల టాస్క్‌ఫోర్సు పోలీసులు కృషి చేశారని అన్నారు. ఆత్మహత్యల నివారణ కోసం జిల్లా పోలీసు కళాజాత ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టి ఆత్మహత్యలను తగ్గించేందుకు కృషి చేశామని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పింది. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు కృషి చేశామన్నారు. అవరేషన్ స్ట్రైల్, ముస్కాన్ ద్వారా బాల కార్మికులు, ఇతర 335 మంది బాలలను కాపాడటం జరిగిందని వివరించారు. సబ్ డివిజన్ల వారిగా షీ టీమ్స్ బృందాలను ఏర్పాటు చేసి పోకిరీల బెడద నుంచి పాఠశాల, కళాశాల విద్యార్థినులకు భరోసా కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. కార్డెన్ సెర్చ్ కార్యక్రమం ద్వారా ప్రజలకు శాంతి భద్రతలపై భరోసా కల్పించేందుకు జిల్లాలో 10 సార్లు కార్డన్ సెర్చ్ నిర్వహించి 585 వాహనాలు సీజ్ చేసి జరిమాన విధించినట్లు తెలి పారు. సరిహద్దు ప్రాంతాల్లో నాకాబంటే కార్యక్రమం నిర్వహించి రేషన్ బియ్యం, ఇసుక అక్రమ రవాణా అరికట్టడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం డయల్ 100 కె 31,255 ఫోన్లో ఫిర్యాదులు రాగా. వాటిలో 166 కాల్స్కు ఎఫ్ఐఆర్లు నమోదు చేయగా, 29.733 మంది ఫిర్యాదు దారులు రాజీ పడ్డారని వివరించారు. ఏది ఏమైన ఎక్కువ కేసులు నమోదు అయ్యాయంటే.. పోలీసు శాఖ ఎక్కడ రాజీ వడకుండా నిక్కచ్చిగా వని వేసే బాధితులకు న్యాయం చేస్తుందని భావించాలని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ టి.వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## నవీన పాఠశాలలో ఘనంగా ముందస్తు నూతన సంవత్సర వేడుకలు







**కొడంగల్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి న్యూస్ :**

కొడంగల్ మున్సిపల్ కేంద్రంలోని నవీన ఆదర్శ ప్లే అండ్ హై స్కూల్ లో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతకుముందు 2024 సంవత్సరానికి వీల్కోలు పలికే నూతన సంవత్సరం 2025 కుస్వాగతం పలికారు. విద్యార్థులు 2024 , 2025 గడిచిన నూతన సంవత్సరాల ఆకారంలో కూర్చొని గుడ్ బాయ్2024 వెల్కమ్ టు2025 చెప్పుకుంటూ కేకులు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని ముందస్తు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో నవీన ఆదర్శ ప్లే అండ్ హై స్కూల్ కరస్పాండెంట్ రిటైర్డ్ టీచర్ డి వెంకటయ్య ముదిరాజ్, ప్రిన్సిపాల్ టీవీ నరేష్ రాజ్ ముదిరాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బంద్ గా ఇందిరమ్మ ఇండ్లు సర్వే

మోమిన్ పేట డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి )

మండలంలో ఇందిరమ్మ ఇంట్లో సర్వేలు పూర్తి వివరాలతో గత ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారు వివరాలను అధికారులు స్వీకరించారు అధికారులు ఏమో దరఖాస్తుదారుల ఇండ్ల వద్దకు వెళ్లి సర్వే వివరాలను యాప్ లో నమోదు చేశారు కుటుంబ యజమాని మహిళా ఫోటోలు తీసి పూర్తి వివరాలను సేకరించారు మోమిన్ పేట మండలం లో గల లచ్చ నాయక్ తండ రామ్నాథ్ గుడిపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను నిర్వహించారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కనీసం 400 ఫీట్ల ఖాళీ స్థలం ఉండి ఉండాలని ఐదు లక్షలు ప్రభుత్వం అందిస్తుందని అర్హులైన ప్రతి నిరుపేదకు ప్రభుత్వం ఇండ్ల పంపిణీ చేస్తుందని ఎంపీడీవో విజయలక్ష్మి తెలియజేశారు అలాగే అంగన్వాడి సెంటర్లను సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వంటశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే విద్యార్థులు భోజనం చేసే ముందు చేతులను పరిశుభ్రంగా కడుకోవాలని విద్యార్థులకు సూచించారు నాణ్యమైన విద్యను



అందించాలని సిబ్బందికి సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి పంచాయతీ సిబ్బంది అంగన్వాడి సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది

## మట్టిలో మాణిక్యం కవయిత్రి మొల్ల మాంబ అంతారంలో విగ్రహ ఏర్పాటుకు ప్రత్యేక పూజ

తాండూర్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి :

వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అంతారం గ్రామంలోని రైతు వేదిక వద్ద మట్టిలో మాణిక్యంలా వికసించిన కవయిత్రి మొల్ల మాంబ విగ్రహ స్థాపన కోసం మంగళవారం రోజు పలువురు కుమ్మరి కుల సంగం ప్రతినిధులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం అధ్యక్షుడు అంజయ్య, తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్ హాజరయ్యారు. అంతారం గ్రామపంచాయతీ అనుబంధ గ్రామం దస్తగిరి పేటకు చెందిన పలువురు కుమ్మరి సంఘ సభ్యుల సమక్షంలో కవయిత్రి మొల్లమాంబ ప్రతిష్టాపనకు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం అధ్యక్షుడు అంజయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్ లు మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలోని మొట్టమొదటిసారిగా అంతారం గ్రామంలో కుమ్మరి కుటుంబాల కోసం పోరాడిన మహనీ



యురాలు కవయిత్రి మొల్ల మాంబ విగ్రహ స్థాపన కోసం భూమి పూజ చేయడం చారిత్రాత్మక మన్నారు. ప్రతి ఏటా మార్చి 13న జరుపుకునే జయంతి వేడుకలు పండుగను తలపించేలా జరుపుకుందామని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో అంతారం మాజీ ఎంపిటిసి శాంతయ్య, పలువురు సంఘ ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈరోజు సయ్యద్ అలీ పురం గ్రామ అభివృద్ధి

– గౌరవ స్పీకర్ శాసన సభాపతి ప్రసాద్ కుమార్

మోమిన్ పెట్ డిసెంబర్ 31ప్రజా జ్యోతి

శంకరన్న ఆదేశాల మేరకు ఆదేశాల మేరకు సిసి రోడ్ వర్క్ ను ఎస్సీ కాలనీ లో కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి బుచ్చిరెడ్డి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరుపున గడ్డం ప్రసాద్ కుమార్ ను గెలిపించు కున్నందుకు మాకు సీసీ రోడ్లు మంజూరు చేశారని వారు అన్నారు మా యొక్క గ్రహమాన్ని ఇంకా అభివృద్ధి చేయాలని గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరుకుంటున్నారు మా యొక్క గ్రామం నుండి మర్పల్లి లీమార్కెట్ కి వెళ్లడానికి రోడ్డు వెయ్యాలని గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులకు చెప్పడం జరిగింది కాంగ్రెస్ నాయకులు స్పీకర్ ప్రసాద్ వద్దకు పోయి మన గ్రామ సమస్యలు చెప్పి మన గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని గ్రామస్తులు చెప్పడం జరిగిందిఈ



కార్య క్రమం లో రామ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి బుచ్చిరెడ్డి ప్రభాకర్ శ్రీనివాస్ రెడ్డి మాణిక్ రెడ్డి ఆశయ నగేష్ మధుసూదన్ రెడ్డి రాఘవరెడ్డి కృష్ణారెడ్డి తదితర నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన యూత్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టెంపల్లి తాండ సుభాష్ తెలి తెలిపారు

మోమిన్ పెట్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి

మోమిన్ పేట మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి సుభాష్ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ తరపున తెలిపిన చిటంపల్లి సుభాష్ నూతన సంవత్సరములు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని నూతన సంవత్సర వేడుకలను సోదర భావంతో కలిసిమెలిసి జరుపుకోవాలని సూచించడం జరిగింది



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మండల అధ్యక్షుడు

కోడంగల్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి న్యూస్:



కోడంగల్ నియోజకవర్గ ప్రజల తో పాటు కోడంగల్ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కోడంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా, ప్రశాంత్ గుప్తా మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలు, రైతన్నలు బాగుండాలని పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలు కలిగేలా ఆ భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## అమృత్యతిలో పశు వైద్య శిబిరం ప్రారంభించడం జరిగింది

మోమిన్పేట్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి



మోమిన్ పేట మండల కేంద్రంలో గల అమృత్యూర్ గ్రామంలో పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ మరియు రాష్ట్ర పశు గణన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పశువులకు గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది అని 64 పాడి పశువులకు గర్భకోశ చికిత్స సాధారణ చికిత్స నట్టల నివారణ మందులు వేయడం జరిగిందని పశు వైద్యాధికారి గీత తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి గీత జే వి ఓ శివరామ హరి ఆఫీస్ సబార్డినేట్ రత్నయ్య వెంకటేష్ రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్

– వివరాలు వెల్లడించిన ఏ ఈ ఎస్ శ్రీనివాస్ రెడ్డి



వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 31( ప్రజా జ్యోతి):

గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి గంజాయి తో పాటుద్విచక్ర వాహనాన్ని ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ ప్రొవిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.. తెలంగాణ రాష్ట్రంలో గంజాయి నిర్మూలనలో భాగంగా జిల్లా ఎక్సైజ్ సూపరిటెండెంట్ కే విజయభాస్కర్ ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ టీం తో పాటు పరిగి ఎక్సైజ్ టీం లతో కలిసి రూప్ ఖాన్ పేట దగ్గర రూట్ వాచ్ చేయడంతో గంజాయి పట్టుబడింది అన్నారు. దుద్యాల ప్రాంతానికి చెందిన నవీన్ కుమార్ తండ్రి రామచంద్రయ్య తన హెూండా షైన్ బైక్ లో 150 గ్రాముల గంజాయి తరలిస్తూ పట్టుబడ్డాడు. ఎక్సైజ్ అధికారులు నవీన్ కుమారును విచారణ చేయగా పటేల్ నగర్ రామంతపూర్ హైదరాబాద్ కు చెందిన ఆది మల్ల మల్లేష్ దగ్గర కొనుగోలు చేసినట్లు తెలిపాడు. నవీన్ ఇచ్చిన సమాచారంతో అధికారులు ఆది మల్ల మల్లేష్ ను అరెస్టు చేసి 950 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గతంలో వీరిద్దరిపై పలు కేసులు ఉన్నాయని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ దాడులలో వికారాబాద్ జిల్లా టాస్ఫోర్స్ సిఐ శ్రీనివాస్, పరిగి ఎక్సైజ్ సీఐ నీరజ, టాస్క్ ఫోర్స్ ఎస్సై ప్రేమ్ కుమార్ రెడ్డి, పరిగి ఎస్సై సుతారి, కానిస్టేబుల్స్ హనుమంతు, శివ, విష్ణువర్ధన్ రెడ్డి, నర్సింలు, నవీన్ చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు వెంకటేశం గౌడ్ దుర్గం చెరువు

**మోమిన్ పేట్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి**



దుర్గం చెరువు గ్రామం మోమిన్ పేట్ మండల్ గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు గత సంవత్సరం మొత్తం మనం పడినకష్టాలు మనం కోల్పోయిన పంట నష్టాలు నూతన సంవత్సరంలో రాకుండా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవుణ్ణి మన గ్రామ ఆంజనేయుని మనసారా కోరుకుంటున్నాను కష్టాలు రాకుండానూతన సంవత్సరంలో గ్రామ పెద్దల ఆశీర్వాదాలతో దేవుని కోరుకుంటున్నాను ఆశీర్వదించాలని నా మనస్ఫూర్తిగా నూతన సమక్షంలో తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని మనసారా చేస్తూ వేడుకుంటున్నాను నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలంగాణ ప్రజలకు ప్రతి ఒక్కరికి చెందాలని నా మనసారా కోరుకుంటున్నాను పెద్దలకు చిన్న లకు యూత్ నాయకులకు ఇంతకు యూత్ సభ్యులకు మోమిన్ పేట్ మండల ప్రతి పార్టీ కార్యకర్తలకు నాయకులకు పెద్దలకు అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరుస్తున్నాను మీ యొక్క ఆశీర్వాదాలు ఆపైన ఉండాలని మనసారా కోరుకుంటున్నాను మీ వెంకటేశం గౌడ్ దుర్గం చెరువు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి**

**చేవెళ్ల డిసెంబర్ 31(ప్రజా జ్యోతి):**



తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్ మల్కాజ్గిరి ప్రజలందరికీ 2025 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సర అనుభవాలను విజయాలను వైఫల్యాలను గుర్తు చేసుకొని ఈ కొత్త సంవత్సరంలో విజయాల కోసం తప్పించాలని వారు ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని ప్రతి కుటుంబంలో ఆనందం వెలుగులు నింపాలని వారు కోరారు. ముఖ్యంగా విద్యార్థులు యువత రైతులు మహిళలు ప్రభుత్వ ఉద్యోగులు పట్టుదల క్రమశిక్షణతో ముందుకు సాగి విజయాలను అందిపుచ్చుకోవాలన్నారు. ప్రజలందరూ ప్రభుత్వ పథకాలను అందరు సద్వినియోగం చేసుకోవాలని తద్వారా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం అభినందనీయం...

**బాలానగర్, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి) :**

యువత స్వయం ఉపాధిని ఉపాధి మార్గంగా ఎంచుకొని అభివృద్ధి సాధించాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సంజయ్ నూతనంగా బాలానగర్ లో ఏర్పాటు చేసుకున్న బ్రేక్ ఎన్ డైన్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను రమేష్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధిని ఎంచుకుంటూ మరొకరికి ఉద్యోగ అవకాశము కల్పించే విధంగా ఎదగాలని అన్నారు. ఈ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో శశి శుభ్రత పాటించి ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుష్పారెడ్డి, శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్, లక్ష్మయ్య, మదనమోహన్, శివ చౌదరి, మద్దూరి రాము, రమణ ,అనిల్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- ఎస్ఎఫ్ఐ జెండా ఎగురవేసిన జిల్లా కార్యదర్శి శంకర్**

**చేవెళ్ల డిసెంబర్ 31(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ 55 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చేవెళ్ల ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ సందర్భంగా చేవెళ్లలో ర్యాలీ నిర్వహించి భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ఎస్ఎఫ్ఐ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాయికాడ శంకర్ హాజరై మాట్లాడుతూ... 1970లో కేరళలోని త్రివేంద్రం లో ఎస్ఎఫ్ఐ స్వాతంత్రం ప్రజాస్వామ్యం ,సోషలిజం లక్ష్యాలతో ఏర్పడిందని అధ్యయనం, పోరాటం నినాదంతో ముందుకెళ్తుందని అన్నారు. చదువుతూ పోరాడు.. చదువుకై పోరాడు అనే నినాదంతో ఏఐఎస్ఎఫ్ విద్యా రంగ, విద్యార్థి సమస్యలపై పోరాటం చేస్తుందన్నారు. గత 55 సంవత్సరాల నుంచి విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాల నిర్వహిస్తూ దేశంలోని అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందని అన్నారు. ఎన్నికలు జరిగినా ఎస్ఎఫ్ఐ గెలవడం అందుకు నిదర్శనమని అన్నారు విద్యార్థుల సమస్యలపై స్కాలర్షిప్స్ ఫీజు రెంబర్స్మెంట్స్ ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉన్నటువంటి సమస్యలపై ఎస్ఎఫ్ఐ అనేక పోరాట నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు అల్లి దేవేందర్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్



అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, అరుణ్ కుమార్, చేవెళ్ల మండల అధ్యక్షులు సమీర్, కార్యదర్శి చందు, మొయినాబాద్ మండలం అధ్యక్షుడు చరణ్ గౌడ్, కార్యదర్శి తేజ, ఎస్ఎఫ్ఐ నాయకులు పి. నవీన్, పి. శివ, సందీప్, సాయి చరణ్, సిద్దు, ప్రవీణ్, సంతోష్, సౌమ్య, శ్రావణి, మమత, అమూల్య, గాయత్రి, సంధ్య, లావణ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**- క్యాలెండర్ ను ఆవిష్కరించిన చేవెళ్ల పాత్రికేయులు**

**చేవెళ్ల డిసెంబర్ 31(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండలం గొల్ల గూడ గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ నాగుల శంకర్ గురు ప్రసాద్ ఎల్ఐసి నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం చేవెళ్ల పాత్రికేయులు ఆవిష్కరించారు. చేవెళ్ల ప్రాంత ప్రజలందరికీ శంకర్ గురు ప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరికి జీవిత భీమా ఆరోగ్య భీమా కలిగి ఉండాలని తెలిపారు. ఆరోగ్య బీమా లేకపోవడం వల్ల కార్పొరేట్ ఆసుపత్రులలో లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నాయని ఆరోగ్య భీమా ఉండడం వల్ల కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండవచ్చు అని తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఆరోగ్య భీమా జీవిత బీమా చేసుకోవాలని సూచించారు. చేవెళ్ల పాత్రికేయుల ఆధ్వర్యంలో ఎల్ఐసి క్యాలెండర్ ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా



ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్, రాజేష్, రాజశేఖర్ రెడ్డి, రాకేష్, మధు, సుభాష్ రెడ్డి, ప్రవీణ్, రమేష్, సలీం, శ్రీను, సత్యం, యాదయ్య, రమేష్, నరేందర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామస్వామి, బిజెపి మండల కార్యదర్శి అత్తేలి అనంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గౌండ్ల యాదయ్య, తాజుద్దీన్ రాఘవేందర్ రెడ్డి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 56.23 లక్షల విలువ చేసే అల్ప్రాజోలం పట్టివేత

**-రూ.40 లక్షల కారు, ఇద్దరు నిందితుల అరెస్టు**

**సంగారెడ్డి,డిసెంబర్ 31,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

నిషేధిత ఎన్డీపీఎస్ డ్రగ్స్గా పిలువబ డే అల్ప్రాజోలం టాబ్లెట్స్, కోడినెట్ సిరప్ బాటిళ్లను సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే. కర్ణాటక నుంచి హైదరాబాద్కు వస్తున్న రూ. 40 లక్షల ఖరీదైన కారులో అల్ప్రాజోలం టాబ్లెట్స్ , కోడినెట్ సిరప్ బాటిళ్లను తీసుక వస్తున్నారనే సమాచారం మేరకు సంగారెడ్డి జి ల్లా జహీరాబాద్ మంగిడి ఆర్టీపీ చెక్పోస్టు వద్ద ఆహానాల తనిఖీల్లో భాగంగా కారును నిలిపి తనిఖీలు చేస్తు ఉండగా అందులో అల్ప్రాజోలం రూ.15.95 లక్షల విలువ చేసే 7500 అల్ప్రాజోలం టాబ్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. టాబ్లెట్లతోపాటు రూ. 28 వేల విలువ చేసే 150 నిషేదిత కోడినేట్ సిరప్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీటితోపాటు రూ.40 లక్షల విలువ చేసే కారును కూడ స్వాధీనం చేసుకున్నారు. కేసులో కారు అల్ప్రాజోలం టాబ్లెట్లను తీసుక వస్తున్న ఎండీ అస్లమ్ , ఎండీ అలీమ్ఖాన్ లను అరెస్టు చేశారు.కర్ణాటక నుంచి ఆల్ప్రాజోలం టాబ్లెట్లను తీసుకొని వచ్చి మసాబ్ట్యాంక్ ప్రాంతంలోని అనుమతి లేని షాద్ మెడికల్ షాపులో అమ్మకాలు జరుపుతుంటారు. నిషేధి ఆల్ప్రాజోలం టాబ్లెట్లను డ్రగ్ ఇన్స్పెక్టర్లతో పరీక్షలు చేయించి వారి నిర్ధారణ అనంతరం కేసులు నమోదు చేసినట్లు మెదక్ అసిస్టెంట్ కమిషనర్ జి . శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆల్ప్రాజోలం టాబ్లెట్లను పట్టుకున్న టీమ్లో సీఐ సిహెచ్ చంద్రశేఖర్, ఎస్సై



బి.యాదయ్య, కానిస్టేబుళ్లు కెఎ సతీష్, జె. రామారావు నాయక్, ప్రహ్లాద్రెడ్డి, డి. వివేక్, ఖరీఫ్లు ఉన్నారు. ఆల్ప్రాజోలం టాబ్లెట్లను పట్టుకున్న ఎక్సైజ్ అధికారులను, సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్రెడ్డి, మెదక్ డిప్యూటి కమిషనర్ హరికిషన్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి అభినందించారు.

# నూతన సంవత్సర వేడుకలు శ్రుతిమించొద్దు..

- మాదకద్రవ్యాలు వాడినా, సరఫరా చేసిన కఠిన చర్యలు తప్పవు...
- మద్యం సేవించి వాహనాలు నడపరాదు...
- డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు..
- బాలానగర్ జోన్ ఏడీసీపీ సత్యనారాయణ

బాలానగర్, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి) : నూతన సంవత్సర వేడుకలలో భాగంగా బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నర్సాపూర్ చౌరస్తా వద్ద నూతన సంవత్సర వేడుకలు సజావుగా జరుపుకోవడంపై అవగాహనా కార్యక్రమం మంగళవారం బ్రైట్ ఫ్యూచర్ ఎన్జీవో సహకారంతో బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా బాలానగర్ జోన్ అడిషనల్ డీసీపీ పి. సత్యనారాయణ, ఏసీపీ జి. హనుమంతా రావు హాజరై ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏడీసీపీ సత్యనారాయణ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను సురక్షితంగా, సక్రమంగా నిర్వహించేందుకు సైబరాబాద్ పోలీసులు కఠిన నిబంధనలను చేపట్టారని తెలిపారు. ముఖ్యంగ నగర వ్యాప్తంగా రాత్రి 8 నుంచి బుధవారం ఉదయం 7 గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు వాడినా, సరఫరా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానిత ప్రాంతాలలో తనిఖీలు కొనసాగుతాయని వెల్లడించారు.



ఇక, మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని, ప్రధాన మార్గాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తారని, ఎవరైనా డ్రంక్ డ్రైవ్‌లో దొరికితే వదిలిపెట్టేది లేదన్నారు. కొందరు వ్యక్తుల నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదాల ద్వారా అమాయకుల ప్రాణాలు పోతున్నాయని, ఈ క్రమంలో బాలానగర్ పరిధిలో మంగళవారం రాత్రి ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఏసిపి హనుమంతా రావు నిర్వాహకులకు ముఖ్య సూచనలు చేశారు. ఈవెంట్ వేదికల వద్ద తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం తప్పనిసరి అన్నారు. అదనంగా, శబ్ద కాలుష్య నిబంధనలకు అనుగుణంగా రాత్రి 10 గంటల తర్వాత బహిరంగ లౌడ్ స్పీకర్లను తప్పనిసరిగా ఆఫ్ చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఐ నాగి రెడ్డి, ఎస్ఐలు హాజీ మియా, సరితా రెడ్డి, బ్రైట్ ఫ్యూచర్ ఎన్జీవో ప్రతినిధులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మస్కు చరణ్
- డ్రగ్స్ దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన
- విద్యార్థుల ఆలోచనలు సమాజాభివృద్ధికి దోహదపడాలి

యాచారం, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి): విద్యార్థుల మేధస్సు, ఆలోచన విధానం సమాజాభివృద్ధికి దోహదపడేలా ఉండాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మస్కు చరణ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనపై మంగళవారం గున్గల్ మోడల్ స్కూల్ లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలు, పర్యవసానాలు వివరించారు. చరణ్ మాట్లాడుతూ.. దేశభవిష్యత్తు నేటి విద్యార్థి, యువతపైనే ఆధారపడి ఉందన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడి ఎంతోమంది విద్యార్థులు, యువకులు అర్ధాంతరంగా తమ జీవితాలను కోల్పోతున్నారని అన్నారు. విద్యార్థి దశలోనే సరైన నిర్ణయాలు తీసుకోకపోతే జీవితాంతం అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. "డ్రగ్స్, గంజాయి వద్దు - ఆరోగ్యమే ముద్దు' అని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మహనీయుల జీవితాలను




ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వంశీ, తరంగ్, జిల్లా సహకారదర్శి శ్రీకాంత్, మండల అధ్యక్షులు కంబాలపల్లి విప్లవ్ కుమార్, లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవెళ్ల డిసెంబర్ 31(ప్రజా జ్యోతి): చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 సంవత్సరం ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లి విరియాలని, సంపద, సమృద్ధి కలగాలని ఎమ్మెల్యే యాదయ్య ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులు దీవెనలు అందిస్తారని ఆశిస్తూ చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ నూతన సంవత్సర వేడుకలను ప్రజలంతా జాగ్రత్తగా నిర్వహించు కోవాలని సూచించారు.

## రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు

- కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 31(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం ప్రజలకు 2025 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు... అలాగే ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో సుఖశాంతులతో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు..

## పెళ్లి రోజు జరుపుకున్న దంపతులు..

మల్లంపేట్,డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి): మల్లంపేట్ లోని మహేశ్వరం కాలనీ లో మంగళవారం రోజున ఆనంతి,వినోద దంపతులు తమ స్వగృహం లో ఘనంగా పెళ్లి రోజు వేడుకలు కేక్ కట్ చేసి జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో కుమారుడు కిరణ్ కేక్ కట్ చేసి మమ్మీ, డాడీ లకు తినిపించి మ్యారేజ్ డే శుభాకాంక్షలు తెలిపారు. కూతుళ్ళు దివ్యశ్రీ, చైత్రిక ఇద్దరు అమ్మాయిలు, అల్లుడు కృష్ణ,కృప అక్క పద్మ,బావ దేవదాస్ కేక్ తినిపించి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా వ్యాప్తంగా నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్



సంగారెడ్డి ,డిసెంబర్ 31,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:- శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (జనవరి-2025 1వ తేది నుండి 31 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలియజేశారు. అలాగే పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించ రాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించ వలసిందిగా సూచించారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఆశ వర్కర్ లకు కనీస రూ.18000 వేల వేతనం, ఇ ఎస్ ఐ, పీఎఫ్ ఇవ్వాలి



సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

బాలానగర్, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి) : బాలానగర్ పిహెచ్‌సి పరిధిలో ని యుపిహెచ్ లు, సబ్ సెంటర్ ల నుండి ఆశ లు చలో ఇంద్ర పార్క్ కు వెళ్లారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ ఆశలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. కనీసం 18000 ఫిక్స్‌డ్ వేతనం గా ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా ఇ ఎస్ ఐ, పీఎఫ్ లు ఇవ్వాలని అన్నారు. ఫిబ్రవరి లో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఆశలకు తప్ప కుండ 18000రూ ఇవ్వాలని అన్నారు. లేని పక్షంలో ఎమ్మెల్యే, మంత్రులు, అసెంబ్లీ లను ముట్టడిస్తాం అన్నారు. ఆశల పని భారం తగ్గించాలి, ఆశలకు, అర్హతలు కలిగిన ఏ ఎన్ ఎం గా అవకాశాలు కల్పించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి ఉన్ని కృష్ణ, అనిత, సబియా, భాష్యమ్మ, సంతోష్ భాయ్, భాగ్యలక్ష్మి, రేణుక, విజయలక్ష్మి, మంజుల, పద్మ,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు....

**కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి...**

**కూకట్ పల్లి, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి) :**



కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలకు కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రభుత్వ ఉద్యోగులకు, అధికారులకు, కార్మికులకు, కర్షకులకు, వ్యాపా రస్తులకు, స్వచ్ఛంద సంస్థ నాయకులకు, విద్యార్థులకు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ 2025 సంవత్సరంలోప్రజలందరూ ఆర్థికంగా ఎదగాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు

## బీసీ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ




**చేవెళ్ల డిసెంబర్ 31(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ విద్యార్థులకు బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిలీప్ రెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు. న్యూ ఇయర్ సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు సాయం చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం చేవెళ్లలో ఉన్న బీసీ హాస్టల్ కు వెళ్లి విద్యార్థుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం 50 మందికి పైగా విద్యార్థులకు దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యూ ఇయర్ వేడుకల్లో పటాకులు, మద్యానికి డబ్బులు ఖర్చు పెట్టే బదులు విద్యార్థులకు సాయం చేయాలని సూచించారు. ఈ మేరకు కొందరు ముందుకొచ్చినా ఎంతో మంది విద్యార్థులు అవసరాలు తీర్చిన వాళ్ళం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనపురం శశిపాల్, వార్డెన్ రవికుమార్, బీఆర్ఎస్వీ నేతలు నందు, కార్తీక్, మహేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిసినా డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.

**కల్హేర్. డిసెంబర్. 31. ప్రజా జ్యోతి.**

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులను నారాయణఖేడ్ నియోజక వర్గ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి దంపతులు మంగళవారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో కలిశారు. మంత్రికి పుష్ప గుచ్ఛాన్ని అందించారు. నీటి శాఖల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని కోరారు. తమ నియోజకవర్గంలో నీటికి సాగునీటి సమస్య ఉన్నదని వివరించారు. నియోజకవర్గానికి నిధులు కేటాయించేందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు శాసనసభ్యులు తెలిపారు.

# మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ నిరోధానికి చట్టాలపై అవగాహన కల్పించాలి

**- అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**

**-డాక్టర్ కెరీర్ ఉజ్వల భవిష్యత్తుపై దృష్టి సారించాలి**

**సంగారెడ్డి, డిసెంబర్ 31 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**



మెడికల్ విద్యార్థులకు స్నేహపూర్వక, రక్షణాత్మక వాతావరణం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఉన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం యాంటీ ర్యాగింగ్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మెడికల్ కళాశాలల్లో ర్యాగింగ్ లాంటి సమస్యలను నియంత్రించేందుకు అనుసరించాల్సిన మార్గదర్శకాలు, విధానాలపై చర్చ జరిపారు. చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం, వారి భవిష్యత్తు మెరుగుపరచడానికి సానుకూలమైన చర్యలను అమలు చేయడం ఎంతగానో అవసరమని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఒక స్నేహపూర్వక, రక్షణాత్మక వాతావరణం కల్పించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు తమ భవిష్యత్తు లక్ష్యాలపై దృష్టి సారించేందుకు సరైన వాతావరణం,ఉంటేనే వారు ర్యాగింగ్ లాంటి అనవసర సమస్యల నుండి దూరంగా ఉంటారని ఆయన అన్నారు. మెడికల్ కళాశాలలో ర్యాగింగ్‌పై పర్యవేక్షణకు ప్రత్యేక విద్యార్థి కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కమిటీల ద్వారా విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించవచ్చు.కళాశాల ప్రాంగణంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా ర్యాగింగ్ కేసులను సమయానికి గుర్తించి వాటిని నివారించవచ్చని తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థుల మధ్య స్నేహపూర్వక సంబంధాలను పెంపొందించడం ద్వారా ర్యాగింగ్ నివారణకు బలమైన భద్రత కల్పించవచ్చని తెలిపారు.సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య తరగతుల సమయాల్లో వ్యత్యాసం కల్పించడం ద్వారా అనవసరమైన సంప్రదింపులు, సమావేశాలు తగ్గుతాయి.కళాశాలల్లో విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించాలని కమిటీ సభ్యులకు ఆదేశించారు.ర్యాగింగ్ సమస్యలను జాగ్రత్తగా పర్యవేక్షించేందుకు పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాఫిగా చేరుకోవాలంటే చట్టాల అవగాహనతో పాటు వారికి ప్రోత్సాహం అవసరమని ఆయన అన్నారు.విద్యార్థులు ఎవరైనా మంచి డాక్టరుగా ఎదగాలంటే క్రమశిక్షణ, నిబద్ధత, దృఢమైన ఆత్మవిశ్వాసం అవసరం. ఈ లక్షణాలను విద్యార్థులు తమలో కలిగి ఉంటే, వారు తమ కెరీర్‌ను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లగలరని ఆయన అన్నారు.ర్యాగింగ్ లేని కళాశాలలు భవిష్యత్తు సమాజానికి ఉత్తమమైన వ్యక్తులను అందిస్తాయనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గీతామాధురి,అదనపు ఎస్పీ కే. సంజీవరావు,డిఆర్వో పద్మజారాణి, సభ్యులు కూన వేణు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# "విశాలాంధ్ర" నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 31(ప్రజా జ్యోతి)**



132 - జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం వద్ద "విశాలాంధ్ర తెలుగు దినపత్రిక" నూతన సంవత్సర క్యాలెండర్ ను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు మధ్య వారధిగా ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేసే విశాలాంధ్ర దినపత్రిక రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర కుత్బుల్లాపూర్ జోన్ ఇంచార్జి శంకర్, రిపోర్టర్ మధు మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- తెలిపిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తలకొండపల్లి మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్**

**(ప్రజా జ్యోతి డిసెంబర్31/తలకొండపల్లి)**



తలకొండపల్లి మండల కేంద్రంలోని మంగళవారం కల్వకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్2025 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ 2025 లో ప్రజలందరూ ఆర్థిక అభివృద్ధిని సాధించి సుఖ, సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి 2025 చెరగని ముద్రగా చరిత్రలో నిలవాలని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధితోపాటు పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా 2025లో బిఆర్ఎస్ ముందుకు సాగుతామని తెలిపారు. మీరు మీ కుటుంబ సభ్యులు 2025 లో ప్రతి ఒక్కరూ ఆనందంగా జీవించాలని తెలిపారు.

## గుడ్డిమల్కాపూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా నియమించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు

- ఖానాపూర్ సీనియర్ నాయకులు
- మాజీ ఎంపీపీ తలారి మల్లేష్ ముదిరాజ్

మొయినాబాద్ డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి)

గండిపేట్ మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ. సీనియర్ నాయకులు. గుడ్డిమల్కాపూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా తలారి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో లో గుడ్డిమల్కాపూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా తనకి బాధ్యతలు అందించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి అంకిత భావంతో పనిచేస్తానని అందరిని సమన్వాయం చేసుకుంటూ ముందుకు వెళ్తానని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కోసం తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ తలారి ముదిరాజ్ తెలిపారు.



## గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా పాండు యాదవ్, లక్ష్మారెడ్డి

చేవెళ్ల డిసెంబర్ 31(ప్రజా జ్యోతి):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం18 మందితో కూడిన గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గాన్ని ప్రకటించింది. అందులో భాగంగా చేవెళ్ల గ్రామానికి చెందిన జూకన్నగారి లక్ష్మారెడ్డి, తంగడపల్లి గ్రామానికి చెందిన కుర్వ పాండు యాదవ్ గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా అవకాశం దక్కింది. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని పార్టీ గుర్తిస్తుందనడానికి ఇదే నిదర్శనం అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. పలువురు నూతన డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బైకులను చోరీలకు పాల్పడుతున్న నిందితులను అరెస్టు

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

ఎల్బీనగర్ లోని సీపీ క్యాంపు ఆఫీస్ లో రాచకొండ సిపి సుదీర్ బాబు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాచకొండ, సైబరాబాద్, హైదారాబాద్, వికారాబాద్, సంగారెడ్డి మరియు నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో పార్కింగ్ చేసిన బైక్ లను చోరీలకి పాల్పడుతున్న ముగ్గురు నిందితుల్లో ఇద్దరినీ చైతన్యపురి పోలీస్ లు అరెస్ట్ చేసి నిందితుల వద్ద నుండి 46 లక్షల విలువైన బైక్స్ నీ స్వాధీనం చేసుకుని మీడియా ముందు ప్రవేశపెట్టారు.రాచకొండ సిపి సుదీర్ బాబు 30 మోటార్ బైక్ లని వివిధ కమిషనరేట్ పరిదిలో చోరీ జరిగిన బైక్ ల కేస్ ను ట్రేస్ చేస ముగ్గురిని అరెస్ట్ చేశాం అని అన్నారు నిందితుల వివరాలను ఈ సందర్భంగా వెల్లడించారు 1:-షేక్ ఏసి మేకనిక్, -2:-మహమ్మద్ ఇమ్రాన్, -3:-ఇమ్రాన్ లు ఆటో డ్రైవర్ లు.దీనిలో ఒక ఇమ్రాన్ పరారీలో ఉన్నాడు. అని అన్నారుచెడు వ్యసనాల కోసం చోరీ లు చేయిస్తున్నారు అని అన్నారు పార్క్ చేసిన బైక్ లను నకిలీ తాలం లేదా ఇతర టెక్నిక్ ల ద్వారా చోరీలకుపాల్పదుతున్నారని అన్నారు చోరీ చేసిన వాహనాలను తక్కువ రెట్ కి నారాయణపేటలో అమ్ముతుంటారు అని అన్నారు నాగోల్ లో వెహికిల్ చేకింగ్ లో పట్టుకున్నాము అని



తెలియజేశారు చెడు అలవాట్లకు బానిసై పెద్ద నేరాలకి పాల్పడే అవకాశం ఉంది కాబట్టి పట్టుకుని రిమాండ్ కి తరలిస్తున్నాము అని అన్నారు గతం లో జీడిమెట్లలో అరెస్ట్ అయ్యారు ఈ నిందితులు వీరే అని తెలియజేశారు అరెస్ట్ అయినా సంవత్సరం తర్వాత మళ్ళీ చోరీలు చేస్తున్నారు నిందితులు.. గ్రామీణ వాతావరణం లో 10 నుండి 20 వెలకే ఈ బైక్ లను నమ్ముతున్నారు అని అన్నారు

## ఎల్బీసీ చెక్కు అందించిన జహీరాబాద్. ఎం.పీ సురేష్ శెట్కార్.



కల్హేర్. డిసెంబర్. 31 ట ప్రజా జ్యోతి ఈ

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని బోరంచ గ్రామానికి చెందిన వీరయ్యకి అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం రూ.2 లక్షల ఎల్బీసీ చెక్కు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. మంగళవారం బాధితుడికి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేశ్ కుమార్ షెట్కర్ అందించారు. పేద రోగులను ప్రభుత్వ ఆదుకుంటుందని. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యశ్రీ పథకాన్ని ఉపయోగించుకోవాలని.. ఎలాంటి ఆరోగ్య సమస్య ఉన్న వెనువెంటనే తమ దగ్గరి కార్యకర్తలను సంప్రదించి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని అందుకోవాలని పార్లమెంట్ సభ్యులు తెలిపారు. తాజా మాజీ ఎంపీటీసీ రవీందర్, విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు రాజు నాయక్ తదితరులు ఉన్నారు.

## మద్దూరు పట్టణ కేంద్రంలో ప్రెస్ క్లబ్ ప్రారంభం






1) ప్రెస్ క్లబ్ ను ప్రారంభించిన తాహశీల్దార్ మహేష్ గౌడ్

2) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు హాజరైన వివిధ పార్టీల నాయకులు,అధికారులు

3) ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులగా మా వంతు కృషి చేస్తాం:సీనియర్ జర్నలిస్ట్ అంజయ్య

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్31:

నారాయణపేట జిల్లా మద్దూరు పట్టణ కేంద్రంలో మంగళవారం రోజు ప్రెస్ క్లబ్ ను ప్రారంభించిన తహశీల్దార్ మహేష్ గౌడ్.మద్దూర్ పట్టణంలో ప్రెస్ క్లబ్ ప్రారంభం అనేది పట్టణ జర్నలిస్టులకు ఒక గొప్ప అవకాశం.ఇది వారికి ఒకే వేదికను అందిస్తుంది,వారు తమ ఆలోచనలను పంచుకోవచ్చు, సమాచారాన్ని మార్పిడి చేసుకోవచ్చు మరియు వారి వృత్తిపరమైన అభివృద్ధికి కృషి చేయవచ్చు.ప్రెస్ క్లబ్ సమాజ సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సమాజానికి సేవ చేయవచ్చు.ఈ సందర్భంగా వివిధ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయాలని సూచించారు.ఎస్సై రామ్ లాల్ మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రజల చట్ట విరుద్ధ సమస్యల పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని అలాగే పోలీసులు మరియు జర్నలిస్టులు కలిసికట్టుగా నిబద్ధతతో వ్యవహరిస్తే ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న నెరవేర్చవచ్చు అని అన్నారు.సీనియర్ జర్నలిస్టు అంజయ్య మాట్లాడుతూ ప్రజల సమస్యలను స్పష్టంగా పత్రిక మరియు ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు అధికారుల దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహారెడ్డి,ఎంపీఓ రామన్న,ఏపిఎం నారాయణ,వివిధ పార్టీల నాయకులు, వివిధ పత్రిక మరియు ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్ మెట్ లో విస్తృతంగా వాహనాల తనిఖీలు

అబ్దుల్లాపూర్ మెట్ డిసెంబర్ 31( ప్రజా జ్యోతి)

ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు అబ్దుల్లాపూర్ మెట్ రామోజీ ఫిలిం సిటీ, అనాజ్ పూర్ లో వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి,అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి తో కలిసి విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు.న్యూ ఇయర్ సందర్భంగా వేడుకలు జరుపుకునే ప్రతి ఒక్కరు ముఖ్యంగా యువతి యువకులు తగు జాగ్రత్తలు తీసుకొని నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని వారు సూచించారు. ముఖ్యంగా నిషేధిత మాదక ద్రవ్యాలు కలిగి ఉంటే కఠిన చర్యలు తప్పవు అన్నారు. నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా ముగిసేలా ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహకరించాలన్నారు.